ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శనివారం 04, ఫిబ్రవరి 2023 16 పేజీలు





## ఖమ్మం టౌన్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన పీవీ గణేష్

16లో..



# డబుల్ ఓట్ల ఏరివేత

**డబుల్ ఎంట్రీ ఓట్ల తొలగింపు**

**ఫోటో సిమిలర్ ఎంట్రీస్ యాప్‌తో గుర్తింపు**

**కొనసాగుతున్న ప్రక్రియ**

**ఖమ్మం, ప్రభాతవార్త :** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఒకరికి ఒకే ఓటు ఉండాలనే ఉద్దేశ్యంతో డబుల్ ఓట్ల నమోదు ఏరివేత కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుంది. ఒకవైపు నూతన ఓట్ల నమోదు, మరో వైపు డబల్ ఓట్ల ఏరివేతలో అధికారులు నిమగ్నమయ్యారు. ఫోటో సిమిలర్ ఎంట్రీస్ యాప్‌తో డబుల్ ఓట్ల నమోదును గుర్తించి ఒకే ఓటు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో పనులు దొరకక ఎంతో మంది ఉపాధి నిమిత్తం పట్టణాలు, నగరాలకు వలస వెళ్లారు. పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటూ అక్కడే ఉండి తిరిగి ఓట్లు పొందారు. దీంతో పిఎస్ఈ (ఫోటో సిమిలర్ ఎంట్రీ)యాప్ ద్వారా గుర్తించే ప్రక్రియ కొనసాగుతుంది. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి డబల్ ఎంట్రీ ఓట్లను తొలగిస్తున్నారు.

అతిపెద్ద ప్రజాస్వామ్య భారత దేశంలో ఓటు ఎంతో పవిత్రమైనది. ఓటు అనే ఆయుధంతో పాలకులను ఎన్నుకోవచ్చు. సమయం వచ్చినప్పుడు దింపేయచ్చు. ఐదు సంవత్సరాల కొకసారి జరిగే ఎన్నికల్లో ఓటర్లు



2లో...



2లో...

# జెండా ఏదైనా ఎజెండా ఒక్కటే

**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నిల్చోబోయే అభ్యర్థులందరినీ గెలిపించుకోవడమే లక్ష్యం**

**ఇల్లందు క్యాంపు కార్యాలయ ప్రారంబోత్సవంలో మాజీ ఎంపీ పొంగులేటి**

ప్రభాతవార్త, ఇల్లందు

జెండా ఏదైనా ఎజెండా ఒక్కటేనని.. రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి పది మంది అభ్యర్థులను గెలిపించుకోవడమే లక్ష్యమని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇల్లందు నియోజకర్గం గార్ల మండలంలోని నెహ్రూ సెంటర్‌లో ఏర్పాటు చేసిన క్యాంపు కార్యాలయాన్ని పొంగులేటి ప్రారంభించి మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొట్టమొదటి శీనన్న క్యాంపు కార్యాలయాన్ని ఇల్లందులో ప్రారంభించినట్లు



# ఇది కార్పొరేట్ల బడ్జెట్

**-పేదలను పట్టించుకోని ప్రభుత్వం**

**-తమ్మినేని వీరభద్రం**

ఖమ్మం, ప్రభాతవార్త

కేంద్ర బడ్జెట్ మొత్తం పక్కా రాజకీయ జిమ్మిక్కు అని, ఆర్భాటం తప్ప కేంద్ర బడ్జెట్ ఏమీ లేదని, అంతా డొల్లతనం మాత్రమేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక ఒడిదుడుకుల గురించి బడ్జెట్‌లో ఒక్క మాట కూడా లేదని, నిజాన్ని దాచి అందమైన చిత్రాన్ని చూపేందుకు ఆర్థిక సర్వే ప్రయత్నించిందని విమర్శించారు. నిరుద్యోగం,

2లో..

# మెడికల్ కాలేజీ ఏర్పాటుకు సన్నాహాలు

**భవనాల సదుపాయాల కల్పనకు రూ. 166కోట్లు మంజూరు**

**వచ్చే సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభం**

**పాత కలెక్టర్ భవనాలను పరిశీలించిన కలెక్టర్**

16లో..





# భారత్ తరుపున బరిలోకి శరిష్మా

**ప్రపంచ చెస్ టోర్నీకి ఎంపిక**

రఘునాథపాలెం,ప్రభాతవార్త

ప్రతిష్టాత్మక ప్రపంచ స్కూల్‌చెస్ టోర్నీకి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థి జి. శరిష్మా అర్హత సాధించింది. ఏప్రిల్ 13 నుంచి 23 వరకు గ్రీస్ వేదికగా జరిగే మెగా టోర్నిలో శరిష్మా భారత్ తరుపున బరిలో దిగనుంది. మహబూబాబాద్ చెస్ అకాడమిలో ప్రస్తుతం శిక్షణ పొందుతున్న శరిష్మా అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నది. ఇటీవల జరిగిన 11వ జాతీయ స్కూల్ చెస్ చాంపియన్ షిప్ 4.5 పాయిట్లతో 19వ స్థానంలో నిలవడం ద్వారా ప్రపంచ టోర్నీకి బెర్త్ దక్కించుకుంది. ఇప్పటలికే ఆకాశ్ వరల్డ్ చెస్ చాంపియన్‌షిప్‌కు అర్హత సాధించిన సంగతి తెలిసిందే. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గ్రామంలో గుడివాండ్ల రాయప్ప, హైమావతిలకు జన్మించిన శరిష్మా చిన్నప్పటి నుండి చెస్‌పై ఆసక్తి కనపరిచేంది. శరిష్మా మక్కువను చూసి స్కూల్ యాజమాన్యం మహబూబాద్ చెస్ అకాడమికి ఆమెని బదిలీ చేశారు. 8,9 తరగతులు మహబూబాబాద్ గురుకులాలలో విద్యనభ్యసించింది. అక్కడ పాఠశాలల క్రీడలలో రాణించిన 18 మందికి శిక్షణ ఇవ్వగా వారిలో శరిష్మా ప్రతిష్టాత్మక ప్రపంచ స్కూల్ చెస్ టోర్నీకి ఎంపికైంది.

# డబుల్ ఓట్ల ఏరివేత

(మొదటి పేజీ తరువాయి..)

ఓటు అనే వజ్రాయుధంతో అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్ణయిస్తారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. బ్యాలెట్ అత్యంత శక్తివంతమైంది. అధిక జనాభా కలిగిన భారతదేశంలో పార్లమెంటరీ తరహా ప్రభుత్వాన్ని అనుసరిస్తున్నాము. చట్టసభలకు సభ్యులను ఓటర్లు ఓట్లు వేసి గెలిపించి పంపుతారు. ఈ నేపథ్యంలో ఓటు శక్తివంతమైన ఆయుధంగా మారింది. అందుకే స్వతంత్ర ప్రతిపత్తి గల ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేశారు. దేశంలో 1950, జనవరి 25న భారత ఎన్నికల సంఘాన్ని స్థాపించారు. ఆ రోజున జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుతుంటారు. ఐదు సంవత్సరాలకొకసారి ఎన్నికలను ఎన్నికల సంఘమే నిర్వహిస్తుంది. భారత రాజ్యాంగంలోని 324 నిబంధన ప్రకారం భారత ఎన్నికల సంఘం తన విధులను నిర్వహిస్తుంది. ఎన్నికల నిర్వహణతో పాటు ఓటర్ల నమోదు తదితర కార్యక్రమాలను నిర్వహించడం ఎన్నికల సంఘం బాధ్యత. ఓటర్ల నమోదు నిరంతర ప్రక్రియ. 18 సంవత్సరాలు నిండిన వారంతా ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి దరఖాస్తులు చేస్తారు. బిఎల్‌వోలు విచారణ జరిపి నివేదికలను అధికారులకు సమర్పిస్తారు. అనంతరం ఓటు హక్కును పొందుతున్నారు. ఈ క్రమంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు డబుల్ ఓట్ల నమోదు ఏరివేత కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుంది. ఒకరికి ఒకే ఓటు ఉండాలనే ఉద్దేశ్యంతో డబుల్ ఓట్ల ఏరివేత ముమ్మరంగా జరుగుతుంది. ఒకవైపు నూతన ఓట్ల నమోదు మరో వైపు డబుల్ ఓట్ల ఏరివేతలో అధికారులు నిమగ్నమయ్యారు. ఫోటో సిమిలర్ ఎంట్రీస్ యాప్‌తో డబుల్ ఓట్ల నమోదును గుర్తించి ఒకే ఓటు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో పనులు దొరకక ఎంతో మంది ఉపాధి నిమిత్తం పట్టణాలు, నగరాలకు వలస వెళ్లారు. పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటూ అక్కడే ఉండి తిరిగి ఓట్లు పొందారు. దీంతో పిఎస్ఈ (ఫోటో సిమిలర్ ఎంట్రీ)యాప్ ద్వారా గుర్తించే ప్రక్రియ కొనసాగుతుంది. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి డబల్ ఎంట్రీ ఓట్లను తొలగిస్తున్నారు. ఓటర్లను సంప్రదించి ఎక్కడ ఓటు ఉంచాలో తెలుసుకుని వారి అభిప్రాయం మేరకే నిర్ణయం తీసుకుంటున్నారు. ఓటర్లు ఎక్కడ ఓటు ఉంచమంటే అక్కడే ఉంచి మరో చోట ఉన్న ఓట్లను యాప్ ద్వారా తొలగిస్తున్నారు. రాష్ట్రంలో 2,99,74,919 మంది ఓటర్లు ఉన్నట్లు జనవరి 5న రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ ప్రకటించారు. ఇందులో పురుషులు 1,50,74,919, మహిళలు 1,49,24,718 మంది పేర్కొన్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది జరగనున్న శాసనసభ ఎన్నికలు ఈ జాబితాతోనే నిర్వహించనున్నారు. ఓటర్ల నమోదు నిరంతర కార్యక్రమం కావడంతో ఎన్నికల ప్రకటన నాటికి కొత్త ఓటర్లకు కూడా ఓటు హక్కు కల్పించనున్నారు. ఇదిలా ఉండగా ఓటర్ల జాబితా సవరణలో భాగంగా అధికారులు మార్పులు, చేర్పులు చేస్తున్నారు. డబుల్ ఎంట్రీలు తొలగించడంతో పాటు నూతన ఓటర్ల నమోదు ప్రక్రియ కూడా కొనసాగిస్తున్నారు. అంతే కాకుండా మృతి చెందిన వారి వివరాలు సేకరించి విచారణ జరిపి పేర్లను తొలగిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఎంతమంది ఓటర్లు ఉన్నారో లెక్క చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

# జెండా ఏదైనా ఎజెండా ఒక్కటే

(మొదటి పేజీ తరువాయి..)

తెలిపారు. కోరం కనకయ్య నేతృత్వంలో ఈ క్యాంపు కార్యాలయం పనిచేస్తుందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక్కడున్న సిబ్బంది ఇల్లందు నియోజకవర్గ ప్రజానీకానికి నిత్యం అందుబాటులో ఉంటారన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పొంగులేటి క్యాంపు కార్యాలయాలు ఏర్పాటు అవుతాయని ఈ సందర్భంగా వివరించారు. ఇల్లందు నియోజకవర్గ పర్యటనలో భాగంగా గార్ల, టేకులపల్లి, ఇల్లందు మండలాలు, ఇల్లందు పట్టణాల్లో పొంగులేటి పర్యటించారు. గార్ల మండలంలోని మర్రిగూడెంలో వెంకటేశ్వరస్వామి గుడిని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పీక్ల తండాలో ఆర్మీ జవాన్ భూక్యా రమేష్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అదే విధంగా మూడ్ తండా, గార్ల, ఇల్లందు మండలంలోని రేపల్లెవాడ, ఇల్లందు పట్టణం, టేకులపల్లి మండలంలోని బోడ్, 9వ మైల్ తండాల్లో పర్యటించారు. ఆయా కుటుంబాలను పరామర్శించారు. ఆర్థిక సాయాలను సైతం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, ఇల్లందు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రేడ్ లైసెన్స్ సర్వే వేగవంతంగా పూర్తి చేయండి

## జీడబ్ల్యూఎంసీ కమీషనర్ ప్రావీణ్య

### ట్రేడ్ లైసెన్స్, శానిటేషన్, స్వచ్ఛ సర్వేక్షన్‌పై అధికారులతో సర్వే



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

వ్యాపార సముదాయాల ట్రేడ్ లైసెన్స్ సర్వే వేగవంతంగా పూర్తి చేయాలని జీడబ్ల్యూఎంసీ కమీషనర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో ట్రేడ్ లైసెన్స్ సర్వే, శానిటేషన్, స్వచ్ఛ సర్వేక్షన్ 2023, ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ తదితర అంశాలపై సర్కిళ్ల వారిగా సమీక్షించి సమర్థంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ జీ డబ్ల్యూఎంసీ పరిధిలో దాదాపు 40వేల కమర్షియల్ దుకాణాల సర్వే చేయల్సి ఉండగా ఇప్పటివరకు 50% పూర్తి చేయడం జరిగిందని, వారం రోజుల్లోగా సర్వే లక్ష్యాన్ని సాధించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ట్రేడ్ లైసెన్స్ ఉన్న దుకాణాలకు తిరిగి కొలతలు తీసుకోవడంతో పాటు కొత్త దుకాణాల సర్వే చేయాలన్నారు. పది రోజుల తర్వాత ఏదైనా కమర్షియల్ దుకాణం ట్రేడ్ లైసెన్స్ లేకుండా ఉంటే సీజ్ చేయడం జరుగుతుందన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో వరంగల్ మహానగరాన్ని అగ్రగామిగా నిలుపుటకు అంకితభావంతో కృషి చేయడంతో పాటు వాటికి పారామీటర్ల లక్ష్యాన్ని మొత్తం పూర్తిచేయాలన్నారు. మహానగరంలో పారిశుధ్య వ్యవస్థ పటిష్టంగా జరగాలని ఎలాంటి లోపాలుంటే ఉపేక్షించేది లేదని, సంబంధిత సానిటరీ ఇన్స్పెక్టర్ జవాన్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎస్ఎలు జవాన్లు సిబ్బంది అందరు ఏకరూప దుస్తులు ధరించి విధులు నిర్వర్తించాలని ఎస్ఎలు రోజు క్షేత్రస్థాయిలో చురుకుగా పాల్గొంటూ ప్రధాన, అంతర్గత రహదారులు స్వీపింగ్ మిషన్ల, సిబ్బంది ద్వారా ఊడ్చడం, మురుగు కాలువలను శుభ్రం చేయడం మొదలగు పరిశుభ్ర పనులు సక్రమంగా జరిగేలా నిత్యం పర్యవేక్షించాలన్నారు. ఉప కమీషనర్లు ప్రతి రోజు వారి పరిధిలో క్షేత్రస్థాయిలో పారిశుధ్యాన్ని పర్యవేక్షించాలని నివేదించాలన్నారు. బల్దియాలో అన్ని శానిటేషన్ వాహనాలకు జీపీఎస్ అనుసంధానం చేసి నిర్దేశించిన ప్రాంతాలకు ఆటోలు వెళ్లాలని సూచించారు. ప్రస్థుతం ద్వితీయ స్టేషన్‌లో పోతానగర్, బాలసముద్రంలో నిర్వహించబడతున్నాయన్నారు. డీజిల్ పొదుపు వాహనాల ఎక్కువ ట్రిప్పులు వేయటకు గాను 6 గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్లు, 6 వాహనాల పార్కింగ్ ప్రాంతాలను వెంటనే గుర్తించాలని ఆదేశించారు. మహానగర వ్యాప్తంగా ఎలాంటి అనధికార ఫెక్సీలు ప్రదర్శించకుండా చర్యలు తీసుకోవాలని, ప్రదర్శించిన వారిపై జరిమానాలు విధించాలని ఆదేశించారు. ప్రతి స్వచ్ఛ్ ఆటో మైక్ సక్రమంగా పనిచేయడంతోపాటు స్వచ్ఛత, వన్నుట్రేడ్ లైసెన్స్ చెల్లింపుల ప్రచారం చేస్తూ నగర వాసుల్లో చైతన్యం కల్పించాలన్నారు. ఈ సమీక్షలో సీఎం హెచ్ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్ ఉప కమీషనర్లు అనిసుర్ రషీద్, జోనా, శ్రీనివాస్ రెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఐటీ మేనేజర్ రమేష్ సానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇది కార్పొరేట్ల బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి..)

ఆరోగ్యం, విద్య తదితర ముఖ్యమైన సమస్యలను బడ్జెట్ పుట్టించుకోనలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ ఆర్థిక వ్యవస్థకు మెంతో శక్తినిస్తుందని చెబుతున్నదని, మరి ఆర్థిక వృద్ధిరేటు 6.5 శాతానికే పరిమితమవుతుందని ఆర్థిక సర్వే ఎందుకు అంచనా వేసింది గత ఆర్థిక సంవత్సరంలో మ్యానుఫాక్చరింగ్ రంగ వృద్ధి రేటు 9..9 శాతం నుంచి 1.6కు పడిపోయిందన్నారు. ఆహార సబ్సిడిని 29 శాతానికి తగ్గించారని,మధ్యాహ్న భోజనానికి నిధులు 9.4 శాతం గగ్గాయన్నారు. పౌష్టికాహార పథకాలకు ఏకంగా 38 శాతం తగ్గాయన్నారు. దళిత, గిరిజనులు, మైనార్టీలు మహిలల సంక్షేమపథకాలకు కేటాయింపులు చూసి ఆర్థిక విశ్లేషకులు పెదవిలు పెదవిరుస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. నీతి ఆయోగ్ మార్గదర్శకాల ప్రకారం షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల సంక్షేమానికి జనాభా దామాషా ప్రకారం కేటాయింపులు తప్పనిసరి అని ఈ బడ్జెట్‌లో అలా జరగలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి, బొంతు రాంబాబు, చింతల చెర్వు కోటేశ్వరరావు, వై. వి క్రమ్, బండి రమేష్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి మాగోడు వినిపించండి

## -సిఎల్‌పినేతకు నియోజకవర్గ సర్పంచ్‌ల విన్నపం

మధిర,ఫిబ్రవరి3ప్రభాతవార్త



రాష్ట్రంలో గ్రామసర్పంచ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేలా కృషిచేయాలని కోరుతూ మధిర నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల సర్పంచ్‌లు సిఎల్‌పినేత,మధిర ఎమ్మెల్యే మల్లుభట్టివిక్రమార్కకు విన్నవించారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయనను కలిసిన వారు ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాలలో ప్రభుత్వం గ్రామపంచాయితీ సర్పంచ్‌లను అప్పులబాదలనుండి విముక్తిపరిచేలా నిధుల మంజూరు చేయించాలని కోరారు. గ్రామాలలో మౌళికవసతుల కల్పన, ప్రభుత్వ పథకాలకు నిధులు విడుదల చేయకుండానే పనులను చేయాలని ఒత్తిడి చేయడం వలన తాము మానసికంగా ఇబ్బందులు పడుతున్నామని ఆయనకు విన్నవించారు. సర్పంచ్‌లు వెలిబుచ్చిన సమస్యలపై గతంలోనే తాను ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగిందని, మరోమారు సభలో సర్పంచ్‌ల గోడుపై ప్రభుత్వాన్ని నిలదీస్తానని హామీ ఇచ్చారు.

# మేడారంలో క్లీన్ అండ్ గ్రీన్

## చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రంగా రోడ్లు

## జాతర పరిసరాల్లో 200ల మంది కూలీలతో పారిశుద్ధ్య పనులు

## డీపీవో, ఎంపీవో వెమ్మటుండి పనులను పర్యవేక్షిస్తున్నారు

## జాతర అంతా పారిశుద్ధ్యం లేకుండా ముమ్మరంగా పనులు

## పనులను పరిశీలించి అభినందించిన ఐటిడిఏ పీవో

తాడ్వాయి, ప్రభాతవార్త :

మేడారంలో రోడ్లన్ని చెత్తా చెదారం లేకుండా పారిశుధ్య పనులు చేపడుతున్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా కూలీలను ఏర్పాటు చేసి పనులు చేపట్టడంతో రోడ్లన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా మారాయి. అంతేకాకుండా డీపీవో వెంకయ్య, ఆరుగురు ఎంపీవోలు ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు. జాతర ప్రారంభం అయిన నాటి నుండి ఇప్పటి వరకు కూడా జాతర పరిసరాల్లో పారిశుధ్య పనులు చేపట్టి ముందంజలో ఉన్నారు. 200ల మంది కూలీలను ఏర్పాటు చేసి పంచాయతీ కార్యదర్శులను ఏరియాల వారీగా ఏర్పాటు చేశారు. ఆ పనులను ఎప్పటికప్పుడు పంచాయతీ కార్యదర్శులు డీపీవోకు నివేదికను అందజేస్తున్నారు. ఐటిడిఏ పీవో మేడారాన్ని సందర్శించి పనులను పరిశీలించారు. పారిశుద్ధ్య పనులు బాగున్నాయని, రెడ్డిగూడెం, జంపంగవాయి, గద్దెల ప్రాంతం, ఆర్టీసీ వై.జంక్షన్, కొత్తూరు ఏరియా, చిలకలగుట్ట ప్రాంతాలన్ని రోడ్లు శుభ్రంగా ఉన్నాయని, భక్తులను అడిగితే మినీ జాతరకు పారిశుద్ధ్య పనులు చాలా చక్కగా చేపట్టారని సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ సారి పనులను మాత్రం మరుగ్గా సాగాయని ఐటిడిఏ పీవో అంకిత్, పంచాయతీ శాఖ అధికారులను, సిబ్బందిని అభినందించారు. అంతేకాకుండా వీరి సేవలు ఎల్లవేళలా అందిస్తున్నందున అందరం కలిసి వీళ్ళకు రుణపడి ఉంటామన్నారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

**కామేపల్లిలో విషాదఛాయలు**

**నరేష్ మృతి తీరని లోటు**

**నివాళులర్పించిన గ్రామస్తులు,**

**ప్రజాప్రతినిధులు, రాజకీయ పక్షాల నేతలు**



కామేపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: కామేపల్లికి చెందిన విద్యావంతుడైన గిరిజన యువకుడు రోడ్డు ప్రమాదంలో శుక్రవారం ఉదయం దుర్మరణం చెందటంతో మండల కేంద్రం, ఆర్‌కెపురంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అందుకు సంబంధించిన వివరాలు స్థానికులు, బాధిత కుటుంబీకుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. బానోత్ నరేష్ (28) ద్విచక్ర వాహనంపై ఖమ్మం వెలుతుండగా ఖమ్మం నుండి ఇల్లందు వైపువెలుతున్న ఆర్టీసీ బస్సు వేగంగా వచ్చి ఢీకొంది. దీంతో నరేష్ అక్కడికక్కడే దుర్మరణం చెందారు. కుటుంబాలనికి పెద్ద దిక్కు అయిన నరేష్ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడంతో బాధిత కుటుంబీకులు, బంధువులు బోరున విలపించారు. నరేష్ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్షాల శ్రేణులు తెలిపారు. మృతదేహాంపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. నరేష్ మృతి తీరనిలోటని అన్నారు. దేశభక్తిని, జాతీయ భావాన్ని ఎలుగెత్తి చాటి చెప్పటంలో అగ్రభాగాన నిలిచారని కొనియాడారు. నరేష్ మృతి తమని ఎంతగానో బాధించిందన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం నరేష్ మృతదేహానికి కన్నీటితో కుటుంబీలకులు, బంధువులు, గ్రామస్తులు, ఏబీవీపీ, బీజేపి నాయకులు, కార్యకర్తలు, రాజకీయ పక్షాల శ్రేణులు అంత్యక్రియలు కన్నీటితో నిర్వహించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు కోరారు.

## నేరాలు-దారుణాలు

## వృద్ధ దంపతుల ఆత్మహత్యాయత్నం

**భర్త మృతి, భార్య పరిస్థితి విషమం**

**మద్దులపల్లిలో విషాదం**

కామేపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: వృద్ధాప్యంలో ఉన్న దంపతులు తమ కుమారుడు, కుమార్తెకు భారం కావద్దని వారిని బాధించవద్దని భావించి అనారోగ్య పరిస్థితుల నేపథ్యంలో టానిక్‌లో పురుగుమందు కల్పి సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా భర్త మృతి చెందగా భార్య ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్న సంఘటన కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి.... కొమ్మన బోయిన లచ్చయ్య (52), పద్మ (50) దంపతులు అనారోగ్యం భారిన పడి అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కుమారుడు, కుమార్తెకు తాము ఎంత మాత్రం భారం కావద్దని, వారిని బాధపెట్టవద్దని భావించిన ఆ దంపతులు టానిక్‌లో పురుగుమందు కలిపి సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. దీంతో కుటుంబీకులు, బంధువులు ఖమ్మం వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలిస్తుండగా మార్గమధ్యలోనే భర్త లచ్చయ్య మృతి చెందారు. అతని భార్య పద్మ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే ఆమె ఆరోగ్య పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతుని కుమారుడు వీరబాబు స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. దీంతో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ తెలిపారు. కాగా వృద్ధ దంపతులు ఆత్మహత్యాయత్నానికి పల్పడగా భర్త మృతి చెందటం, భార్య ఆరోగ్య పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉండటంతో మద్దుపల్లి గ్రామంలో విషాదం అలుముకుంది.

# తల్లుల చెంత.. భక్తుల పులకింత

**జనారణ్యంగా చింతలగట్టు**

**బోనమెత్తిన జెడ్పీటీసీ**

**నేడు జాతర ముగింపు**

గూడూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: తమ ఇష్టదైవాలైన ఆదివాసీ దేవతలు సమ్మక్క, సారాలమ్మ తల్లులను పూజించిన భక్తులు పులకించిపోయారు. యేడాదికోమారు వనదేవతలకు మొక్కులు చెల్లించుకొని ఆ తల్లుల దీవెనలు పొందేందుకు తాప త్రయ పడే భక్తులు జాతర గద్దెలపై వారిని తనవితీరా దర్శించుకొని పొంగిపోయారు. తల్లుల చెంత పూనకాలతో ఊగిపోయారు. మండలంలోని వట్టెవాగు చింతలగట్టు సమ్మక్క, సారాలమ్మల జాతర ప్రాంగణం శుక్రవారం జనం రద్దీతో కిటకిటలాడిపోయింది. జాతర ప్రాంగణం చుట్టూ ఎటు చూసినా చెట్ల నీడన చేరిన భక్తులు వంటావార్పు చేసుకోవడం కనిపించింది. గూడూరు మండలంతో పాటు పరిసర మండలాల నుండే కాకుండా జిల్లాయేతర ప్రాంతాల నుండి కూడా తరలివచ్చిన భక్తులు తొలుత వనదేవతలను దర్శించుకొని కోళ్లు, యాటలు సమర్పించుకున్నారు. జాతర పూజారులు, శివసత్తులతో కలిసి భక్తులు వనదేవతలకు బోనాలు సమర్పించారు. నాలుగు రోజుల పాటు జరగనున్న చింతలగట్టు జాతర ఈనెల 1 నుండి మండ మెలుగుడు పండుగతో ప్రారంభం కాగా ఆరోజు నుండే మొదలైన భక్తుల తాకిడి క్రమంగా పెరగగా శుక్రవారం ఆ సంఖ్య రెట్టింపైంది. గూడూరు జెడ్పీటీసీ సభ్యురాలు గుగులోతు సుచిత్రబాలునాయక్ శుక్రవారం స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి జాతరను సందర్శించారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి బోనమెత్తారు. తల్లులకు పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మద్య, మాంసాలకు ప్రాధాన్యతనిచ్చే జాతర కావడం వల్ల చింతలగట్టు జాతరలో శుక్రవారం మద్యం ఏరులై పారింది. జాతరలో ఏర్పాటు చేసిన రెండు మద్యం కౌంటర్లలో జనం మద్యం కోసం ఎగబడ్డారు. ఇదే అదనుగా అధిక ధరలకు మద్యాన్ని విక్రయించిన దుకాణదారులు తమ జేబులు నింపుకున్నారు. జాతర కమిటీ ఆధ్వర్యంలో లైటింగ్, మంచినీటి ఏర్పాట్లు చేసినప్పటికీ మినరల్ వాటర్ కోసం జనం ఎగబడ్డారు. జాతరకు పెద్దెత్తున తరలి వచ్చిన యువత గుడి వద్ద డిజె నృత్యాలతో అదరగొట్టారు. పోలీసులు, అటవీశాఖ సిబ్బంది కూడా జాతరలో పహారా కాసారు. గూడూరు-మహబూబాబాద్ జాతీయ రహదారిపై ఈ జాతర ప్రాంగణం ఉండగా వాహనాల రాకపోకలను నియంత్రించేందుకు అవసరమైన జాగ్రత్తలను పోలీసులు చేపట్టారు. చింతలగట్టు సమ్మక్క, సారాలమ్మ తల్లుల ఏడాది జాతర శనివారం నాటితో ముగియనుంది. తాము ఆశించిన మేరకు ఈసారి భక్తుల తాకిడి ఉందని జాతర కమిటి, పూజారుల కమిటి ప్రతినిధులు తెలిపారు.





## ఎన్‌వి రాకేష్‌ను ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు



కామేపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: కామేపల్లి మండల సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా సహాయ కార్యదర్శి ఎన్వి రాకేష్‌ను ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ సారధ్యంలో పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్ట్ చేశారు. శనివారం పీడీఎస్‌యు ఆధ్వర్యంలో ఛలో అసెంబ్లీకి పిలుపు ఇచ్చిన నేపథ్యంలో ముందస్తుగా రాకేష్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, విద్యారంగానికి ఈ బడ్జెట్లో 30శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు.

# ఓట్ల కోసం పెద్ది కొత్త నాటకం

**కాంగ్రెస్‌పై ఆరోపణలు సరైంది కాదు**

వినోద సాంబయ్య, మాజీ వార్డు మెంబర్ గాజుల రమేష్, నర్సంపేట పట్టణ యూత్

నర్సంపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: నర్సంపేట పట్టణంలో 37 కుల సంఘాల భవన నిర్మాణాలపై తన చేతకాని తనాన్ని కప్పు పుచ్చుకోవడానికి కాంగ్రెస్ పార్టీపై బురద జల్లుతూ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఓట్ల కోసం కొత్త నాటకాన్ని తెరలేపారని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. 2018 ఎన్నికల నాడు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో వచ్చే ఎన్నికల్లో ఓటు ఎలా పొందాలి ప్రజలను మళ్లీ మోసం ఎలా చేయాలి అనేది బీఆర్ఎస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని నర్సంపేట నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఘాటుగా విమర్శించారు. నర్సంపేట ఆర్ఎంబి గెస్ట్‌హౌజ్‌లో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టిపిసి సభ్యులు పెండెం రామానంద్ వేముల సాంబయ్యగౌడ్ ప్రశ్నించారు. బీసీలకు రుణాల పేరుతో డబుల్‌బెడ్ రూమ్ల పేరుతో ఎమ్మెల్యే ఇప్పటికే నియోజకవర్గ ప్రజలను మోసం చేశాడని మళ్లీ ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, ములకల



కాంగ్రెస్ అధ్యక్షులు ములకల మనీష్, కాంగ్రెస్ నాయకులు మాదాసి రవి, కుంకిసా మదన్‌గౌడ్, గిరగాని రమేష్, చింతల క్రాంతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలలో పోషక లోప నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్**



మహబూబాబాద్, ప్రభాతవార్త: చిన్నపిల్లలలో పోషక లోప నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో 0 నుండి 6 సం॥ల లోపు పిల్లల్లో ఎత్తు, బరువులను ఎప్పటికప్పుడు చూసుకుంటూ వారి ఎదుగుదలకు అవసరమైన పౌష్టికాహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పిల్లలు ఎదుగుదల, బరువులో తక్కువ ఉన్నవారి ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చే విధంగా అధికారులు చూసుకోవాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో ఏమైనా మరమ్మత్తులు ఉంటే వెంటనే తెలియచేయాలని, అధికారులు విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. ఈ సమీక్షలో జిల్లా సంక్షేమ అధికారిణి నర్మద, సిడిపివోలు, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.




## ఐటిడిఏ పీవోను మర్యాదపూర్వకంగా కలిసిన ఏఎస్పీ

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలలో ఏఎస్పీగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన పరితోష్ పంకజ్ ఐపీఎస్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పోట్రూ ఐఏఎస్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి చాంబర్లో భద్రాలం ఏఎస్పిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటిసారిగా పీఓని కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలపారు. అంనతరం ఐటిడిఏ ద్వారా గిరిజనులకు అందిస్తున్న వివిధ పథకాల గురించి ఏఎస్పీకి పీఓ వివరించి బాధ్యతలు తీసుకున్నందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఏఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన టిఎన్‌జీవోస్

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



టిఎన్‌జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు, అసోసియేట్ ప్రెసిడెంట్ కటుకూరి నాగభూషణం ఆధ్వర్యంలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు భద్రాచలం కార్యాలయం నందు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పరితోష్ పంజ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. భద్రాచలంలో ఏఎస్పీ ఉద్యోగం ఎంతో బాధ్యతతో కూడుకుని ఉంటుందని, ఏజెన్సీ ప్రాంతం కావడం వల్ల కొంత సమస్యాత్మకంగా ఉంటుందని, దానిని పరితోష్ పంకజ్ సమర్థవంతంగా ఎదుర్కొంటారని కొనియాడారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ .. ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటానని, శాంతి భద్రతను కాపాడటంలో అహర్నిశలు పనిచేస్తానని తెలిపారు. శుభాకాంక్షలు తెలియజేసిన టీఎన్‌జీవోస్ భద్రాచలం వారికి దన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సెక్రటరి గగ్గూరి బాలకృష్ణ మాట్లాడుతూ .. భద్రాచలంలో ఉద్యోగం చేయడం అనేది పూర్వజన్మ సుకృతంగా భావిస్తారని తెలుపుతూ రాముడు ఆశీస్సులు వల్ల ఏఎస్పీ వారి విధిని సమర్ధవంతంగా నిర్వహిస్తారని ఆకాంక్షించారు. ట్రెజరర్ పడిగ నర్సింహారావు, గాంధీ, లింగమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరిశీలించిన డీఐఈవో సులోచనరాణి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా డీఐఈవో బి.సులోచనరాణి శుక్రవారం సందర్శించి పరిశీలించారు. కళాశాలలో నిర్వహిస్తున్న ఎంసెట్ తరగతులు రికార్డులను పరిశీలించారు. కళాశాలలో బయోమెట్రిక్ హాజరును ఆమె పరిశీలించి త్వరలో జరగనున్న ప్రాక్టికల్ పరీక్షల నిమిత్తం కళాశాల ప్రిన్సిపల్ ఎల్.వెంకటేశ్వర్లుకు, అధ్యాపకులకు ఆయన సూచనలు చేశారు. మార్చిలో జరగనున్న పరీక్షలకు విద్యార్థులను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి వితరణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని పర్ణశాల గ్రామపంచాయతీ సీతానగరం గ్రామంలో ఉన్న తెల్లంవారిగుంపులో శ్యామల వెంకటి అనే నిరుపేదకు చెందిన పూరిళ్ళు గురువారం రాత్రి ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. సర్వం కోల్పోయిన ఆ కుటుంబానికి స్థానిక సర్పంచ్ తెల్లం వరలక్ష్మి శుక్రవారం 50 కేజీల బియ్యం, వంట సామాగ్రి, దుస్తులు, నిత్యావసర వస్తువులను అందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన వెంకటి కుటుంబానికి ఇటువంటి ఆపద రావడం చాలా దారుణమని పల్లెల్లో అధిక శాతం గడ్డిలు మాత్రమే ఉంటాయని ప్రతి ఒక్కరు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కాకుండా జాగ్రత్తలు పాటించాలని ఆమె తెలిపారు. సర్వం కోల్పోయిన అగ్నిబాధిత కుటుంబానికి ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ పొడియం



వెంకటరమణ, తెల్లం హరికృష్ణ, కిషోర్, పూనెం సురేష్, సారయ్య, మురళి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

**-బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ వితరణ**

అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన శ్యామల వెంకటి కుటుంబాన్ని దుమ్ముగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ అద్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీపీ రేసులక్ష్మిలు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు, బియ్యం, వంట సామాగ్రి కొంత నగదును అందించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, తెల్లం భీమరాజు, సోడి తిరుపతిరావు, తునికా కామేశ్వరరావు, ముక్కెర శ్రీను, గోసంగి కిరణ్, పిలకా నాగేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**-బ్యూటిఫుల్ లైఫ్ అసోసియేషన్ వితరణ**

అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన శ్యామల వెంకటి కుటుంబానికి బ్యూటిఫుల్ లైఫ్ అసోసియేషన్ సభ్యులు మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ సహకారంతో 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలను అందించారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఏ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కళాతపస్వీ విశ్వనాథ్‌కు నివాళులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలుగు చిత్ర పరిశ్రమలో కళాతపస్వీగా పేరు గాంచిన ప్రముఖ దర్శకుడు కాశీనాథుని విశ్వనాథ్ మృతిపట్ల పలువురు కళాకారులు, రాజకీయ నాయకులు, అభిమానులు శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. లక్ష్మీనగరం గ్రామంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద విశ్వనాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగు చిత్రపరిశ్రమలు ఎన్నో విజయవంతమైన చిత్రాలను తీసి తెలుగు చిత్రం పేరును దేశం నలుమూలల చాటిచెప్పిన ఘనత విశ్వనాథ్‌కే చెందిందని వారన్నారు. ఎన్నో ఆణిముత్యాలు లాంటి సినిమాలకు దర్శకత్వం వహించి కళాతపస్వీగా బిరుదు పొందిన మహాదర్శకుడు విశ్వనాథ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలకా వెంకటరమణారెడ్డి, కర్రి శివకుమార్, ధర్మచార్య పిలకా నాగేందర్‌రెడ్డి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా టీడీపీ మండల అధ్యక్షుడు ప్రముఖ కళాకారుడు కొమరం దామోదర్‌రావు ఆధ్వర్యంలో కళా తపస్వీ విశ్వనాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగు ప్రజల సంప్రదాయ విలువలను, గొప్పదనాన్ని భారతదేశంలో నలుమూలల సినిమాల ద్వారా చాటిచెప్పిన ఘనత విశ్వనాథ్‌కే చెందుతుందని ఆయన అన్నారు. తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య తరుపున విశ్వనాథ్ మృతి పట్ల సానుభూతిని, సంపాతాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిలకా నాగేందర్‌రెడ్డి, ముక్కెర రాంబాబు, ఎగ్రడి ప్రభాకర్, ఆకుల రామారావు, క్రిష్ణార్జునరావు ,తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో విద్యుత్ సరఫరాను అందించాలి

చర్ల, ప్రభాతవార్త :



రైతుల వ్యవసాయ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సకాలంలో (నిరంతరాయంగా విద్యుత్ సరఫరాను ఇవ్వాలని సత్యనారాయణ పురంలోని సబ్‌స్టేషన్‌ను రైతులు ముట్టడించారు. శుక్రవారం సత్యనారాయణపురం, ఆర్.కొత్తగూడెం, కుదునూరు గ్రామాలకు చెందిన రైతులు సబ్‌స్టేషన్ కార్యాలయానికి చేరుకుని ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం 24 గంటల ఉచిత కరెంటు ఇస్తుందని, ప్రచారం చేస్తుందని, ఇందులో ఎటువంటి వాస్తవం లేదని, అధికార ప్రభుత్వంపై రైతులు మండిపడ్డారు. కనీసం 12 గంటలు కూడా విద్యుత్ సరఫరా సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. దీని ద్వారా పంటపొలాలకు సాగునీరు సకాలంలో అందక పంటలు ఎండిపోయే దుస్థితి నెలకొందని వారు వాపోయారు. రైతుల ఆందోళన విషయాన్ని తెలుసుకున్న విద్యుత్ శాఖ ఏఈ అక్కడకు చేరుకుని రైతులతో చర్చించారు. విద్యుత్ సమస్య ఉన్న మాట వాస్తవమేనని, రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ వినియోగం పెరగడంతోనే కోతలు విధించాల్సి వస్తుందని, త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని ఆయన రైతులకు సూచించారు. దీంతో విద్యుత్ శాఖ అధికారుల సూచనల మేరకు రైతుల ఆందోళన విమరించారు.

## యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్ అన్నారు. మండల పరిధిలోని గౌరవరం గ్రామంలో ఫ్రెండ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్ శుక్రవారం ప్రారంభించారు. క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని, గిరిజన యువత శారీరకంగా, ధృడంగా ఉండడం వల్ల క్రీడల్లో రాణించాలని, చదువుల్లో కూడా రాణించి ఉద్యోగ అవకాశాలను సంపాదించుకోవాలని ఆయన తెలిపారు. రేసులక్ష్మి, స్థానిక సర్పంచ్ సోడి జ్యోతి, కణితి రాముడు, కణితి లక్ష్మణ్, భూవర్ధన్, గ్రామస్తులు, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పొదెం వీరయ్యను విమర్శించే నైతిక విలువ రేగాకు లేదు

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్‌మీడియా అధ్యక్షుడు కనుబుద్ధి దేవా**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాచలం శాసనసభ్యుడు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పొదెం వీరయ్యపై పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్‌మీడియా అధ్యక్షుడు కనుబుద్ధి దేవా శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. డబ్బు, అధికారం కోసం నమ్మి ఓట్లు వేసిన ప్రజలను మోసం చేసి ఊసరవెల్లిలా రంగులు మార్చే రేగా కాంతారావుకు భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యను విమర్శించే నైతిక హక్కు లేదని దుయ్యబట్టారు. నీతికి, నిజాయితీకి నిదర్శనం అయిన పొదెం వీరయ్యకు రేగా కాంతారావుకు పోలిక లేదని ఆయన అన్నారు. భద్రాచలంకు టూరిస్టుగా వచ్చి వెళ్ళే రేగా కాంతారావుకు భద్రాచలం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ ఇసానన్న రూ.100కోట్లు, రూ.1000 కోట్లు ఏమయ్యాయనే అడిగే దమ్ము రేగాకు ఉందా అని ఆయన ప్రశ్నించారు. నిత్యం ప్రజల్లోనే ఉంటూ భద్రాచలం ప్రాంత సమస్యల కోసం అసెంబ్లీ సాక్షిగా పోరాటం చేస్తున్న పొదెం వీరయ్యను విమర్శించే అర్హత రేగాకు లేదని ఆయన అన్నారు. మరొకసారి పొదెం వీరయ్యపై అవాక్కులు చవాక్కులు పేలితే చూస్తూ ఊరుకోమని, వచ్చే ఎన్నికల్లో ప్రజలే సరైన రీతిలో బుద్ధి చెపుతారని ఆయన హెచ్చరించారు.



# ప్రజాసమస్యలపై ప్రశ్నించే వేధికగా భాజపా

**-మధిర అభివృద్ధిపై దృష్టిసారించని అధికారవిపక్ష నేతలు**

**-మధిరలో కార్యాలయ ప్రారంభించిన కొండపల్లి, రవీంద్రనాయక్**




మధిర,ఫిబ్రవరి3ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజాసమస్యలను ఎలుగెత్తుతూ ప్రభుత్వాన్ని పాలకులను ప్రశ్నించే వేధికగా భారతీయజనతాపార్టీ పనిచేస్తున్నదని ఆపార్టీ రాష్ట్ర కిసాన్‌మోర్చా అధ్యక్షుడు కొండపల్లిశ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మధిర నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన పార్టీ నియోజకవర్గ కార్యాలయాన్ని ఆయనతో పాటు మాజీ ఎంపి రవీంద్రనాయక్, జిల్లా అధ్యక్షుడు గల్లాసత్యనారాయణచౌదరిలతో కలిపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి కుటుంబపాలనను అంతం చేయడం ప్రజలకు సంక్షేమపాలనను అందించేందుకు భారతీయజనతాపార్టీ బాద్యతాయుతమైన పాత్రను నిర్వహించేందుకు ప్రజలముందుకు వచ్చిందన్నారు. గడిచిన నాలుగేళ్ళకాలంలో రాష్ట్రంలో జరిగిన ఉప ఎన్నికల్లో, జిహెచ్‌ఎంసి ఎన్నికల్లో ప్రజలు తమ సిద్ధాంతాన్ని పార్టీ అధినాయకత్వాన్ని విశ్వసించి బలపరిచారన్నారు. ఇదే క్రమంలో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో పార్టీ బలోపేతం, రానున్న ఎన్నికల్లో ప్రజల మద్దతును కోరేందుకు అన్ని విధాలుగా సిద్దంగా ప్రజాక్షేత్రంలోకి రానున్నామన్నారు. ప్రతి నాయకుడు కార్యకర్త శక్తి వంచన లేకుండా కేంద్రంలో ఉన్న ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలో అమలుచేస్తున్న సంక్షేమపథకాలను ప్రజాప్రయోజనాలను ప్రచారం చేస్తూ రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపుకు బాసటగా నిలిచేలా కృషిచేయాలని పిలుపునిచ్చారు. మధిర నియోజకవర్గంలో ప్రభుత్వంను ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుడు ఉన్నాడని, అలాగే అధికారపార్టీకి చెందిన జడ్పిఛైర్మన్ ఉన్నాడని అయినా నియోజకవర్గం అభివృద్ధి జరిగింది ఎక్కడ అని అయన ప్రశ్నించారు. మధిర నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటుచేసిన పార్టీ కార్యాలయం కేవలం రాజకీయకార్యకలాపాలకోసమే కాదని, దీనిని ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు, వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు దోహదపడే దిశగా కృషిచేయాలని నాయకులను కోరారు. ఈకార్యక్రమాల్లో పట్టణ,మండల అధ్యక్షులు పాపట్లరమేష్, గుండాచంద్రశేఖర్‌రెడ్డి, అసెంబ్లీకన్వీనర్ ఏలూరినాగేశ్వరరావు, దళితమోర్చారాష్ట్ర కార్యదర్శి విజయరాజు, రాష్ట్రనాయకులు కుంచంకృష్ణారావు,నాయకులు కోటమర్తిసుదర్శన్, బిపినాయక్, దేవరకొండకోటేశ్వరరావువీరమనేనిఅప్పారావు,రాము,జయపాల్,రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# టిఆర్ఎస్ పాలనలో మధిరలో జరిగిన అభివృద్దేంటి

**-సిఎం మంజూరుచేసిన రూ.30కోట్లు ఎప్పుడు తెస్తారు**

**- బిఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్‌నాయకుల ప్రశ్న**



మధిర,ఫిబ్రవరి3ప్రభాతవార్త

మార్నింగ్‌వాక్ పేరుతో పట్టణంలో తిరుగుతూ అభివృద్ధి చేసామని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు 8ఏళ్ళకాలంలో ఏమిఅభివృద్ధిజరిగిందో వెల్లడించాలని కాంగ్రెస్‌పార్టీ నాయకులు ప్రశ్నించారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయం కేశవ్‌భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆపార్టీ మండలకమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్ మాట్లాడుతూ గతంలో మధిరలో మున్సిపల్‌శాఖమంత్రి కెటిఆర్‌తో రూ.16కోట్లతో చేపట్టేందుకు శంకుస్థాపన చేసిన పనులకు నిధులు ఏమయ్యాయన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రూ.30కోట్లు మున్సిపాలిటీకి మంజూరుచేసానన్నారని, దీనితో అభివృద్ధి చేయిస్తానని తిరుగుతున్న బిఆర్ఎస్‌నేత ప్రజాప్రతినిధి ఆనిధులను ఎప్పుడు తీసుకువస్తారో చెప్పాలని అన్నారు. పట్టణ పేదలకు అందించేందుకు నేటివరకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లను కట్టించిన దాఖలాలు లేవని అన్నారు, రోడ్డుపై చిరువ్యాపారాలు చేసుకుని జీవనం సాగించే 4వందల కుటుంబాలను ఆగం చేసి నిలువనీడ,బతుకుదెరువు లేకుండా చేసారని విమర్శించారు, మధిర మున్సిపాలిటీ అభివృద్ధికి గతంలో మంజూరు చేసిన నిధులను సద్వినియోగం కాకుండా నిధులుమరలిపోయేలా చేసింది ఎవరో ప్రజలకు తెలుసన్నారు. స్థానిక ఎమ్మెల్యే, సిఎల్‌పినాయకుడు భట్టివిక్రమార్క ఎనిమిదేళ్ళక్రితం మంజూరుచేయించిన రోడ్డువిస్తరణపనులు, సెంట్రల్‌లైటింగ్ పనులతో పాటు ట్యాంక్‌బండ్ నిర్మాణపు పనులు, వందపడకల ఆసుపత్రినిర్మాణం అనుమతులను ఇప్పుడుతామే తీసుకువచ్చి చేయిస్తున్నామని ప్రచారాలు చేసుకుంటున్నారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి, మధిర పట్టణ అభివృద్ధికి కృషిచేసింది ఎమ్మెల్యే భట్టివిక్రమార్కకేనని వీటికి సంబందించి ఎటువంటి ప్రయత్నం చేయని బిఆర్ఎస్ నాయకులు మేమే చేయించామని ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. మధిర అభివృద్ధి జరిగింది కాంగ్రెస్‌ప్రభుత్వ హాయాంలోనే అనేది బిఆర్ఎస్ నాయకులు గుర్తించాలని హితవుపలికారు. ఈసమావేశంలో నాయకులు బొమ్మకంటిహరిబాబు, తూమాటి నవీన్‌రెడ్డి, దారాబాలరాజు, అద్దంకి రవికుమార్, జహంగీర్, ఆదిమూలంశ్రీనివాసరావు, చక్రి తదితరులున్నారు.

# సర్పంచ్ ఆత్మహత్య యత్నం

**పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన కుమారుడు రవి**

దంతాలపల్లి, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త

ప్రజలు తనపై నమ్మకంతో గత ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలిపిస్తే ప్రభుత్వం మంజూరు చేస్తున్న అభివృద్ధి పనులను చేపట్టిన బిల్లుల చెక్కులపై ఉపసర్పంచ్ భర్త సంతకాలు పెట్టకుండా వేధింపులకు గురిచేయడంతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామ సర్పంచ్ గుగులోతు నెహ్రూనాయక్ శుక్రవారం ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే 108 ద్వారా మెరుగైన చికిత్స కోసం తొర్రూరు ఆసుపత్రికి తరలించారు. దీంతో సర్పంచ్ కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఎస్సై జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం బీరిశెట్టిగూడెం సర్పంచ్ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడానికి కారణం చేసిన పనులపై ఉపసర్పంచ్ దొనికెని స్వాతి భర్త వెంకన్నతో పాటు షేక్ జాన్ పాషా, నరేందర్‌లు సంతకాలు చేయకుండా గత కొన్ని నెలలుగా అడ్డుకుంటున్నారని అందుకే మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.




## కొనసాగుతున్న బొడ్రాయి పున:ప్రతిష్ట వేడుకలు

**3వ రోజు పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు**

**భక్తి శ్రద్దలతో కుంకుమ పూజలు చేస్తున్న భక్తులు**

మహబూబాబాద్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:



గత కొన్ని సంవత్సరాల క్రితం జిల్లాలో నెలకొల్పిన బొడ్రాయి గ్రామ దేవతను ఆ తరువాత పండుగ వేడుకలను నిర్వహించకపోవడంతో గత మూడు రోజుల క్రితం నుండి బొడ్రాయి గ్రామ దేవత పున:ప్రతిష్ట కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని పాతబజారు వేణుగోపాల స్వామి దేవాలయ సమీపంలో నూతనంగా బొడ్రాయి పున:ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, సతీమణి సీతామహాలక్ష్మి దంపతులతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులైన మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి దంపతులు, మిగతా కమిటీ సభ్యుల దంపతులు యాగశాల, కుంకుమార్చన, జలాభిషేక వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మహిళలు భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో నూతనంగా బొడ్రాయి గ్రామ దేవత పున:ప్రతిష్ట చేయడం సంతోషంగా ఉందని, ఈ ప్రాంత ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పర్కాల శ్రీనివాస్ రెడ్డి, మార్నేని వెంకన్న, ఎడ్ల వేణుమాధర్, కర్పూరపు గోపి, పిల్లి సుధాకర్, వంగ అశోక్, ఎడ్ల రమేష్, మాలె నాగేశ్వర రావు, బోనగిరి గంగాధర్ నాథ్, మాలె హేమచంద్రరావు, కుడికాళ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుపై మండిపడ్డ జెడ్పీ చైర్‌ఫర్సన్

మహదేవపూర్(కాటారం),ప్రభాతవార్త

మహదేవపూర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ సామాజిక వైద్యశాలను శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ జాగ్రత్తలు, సూచలు ఇస్తు వైద్యుల నిర్లక్ష్యంపై ఛైర్‌ఫర్సన్ సీరియస్ అయ్యారు. డయాలసిస్ ఏర్పాటుపై రివ్యూ సమావేశం ఏర్పాటు చేసిప ఆసుపత్రి ఛైర్మన్, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు వ్యవహార శైలిపై వారు మండిపడ్డారు. నియోజకవర్గంలో అనేకమంది నిరుపేద కుటుంబానికి చెందిన వారే ఉంటారని అందునా తూర్పు డివిజన్ పరిధిలోని ఎక్కువ మంది రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాలు ఉన్నాయన్నారు. వీరికి అందుబాటులో ఉంటూ ప్రభుత్వ ఆసుపత్రి నుండి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుంటే ఆసుపత్రికి మెరుపు తీగలాగా వ్యవహరించే శ్రీధర్‌బాబు కనీస పర్యవేక్షణ చేసే సమయం లేదనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఆసుపత్రిలో వైద్యులు ఉంటున్నారా, వసతులు ఉన్నాయా అని మాత్రం అవసరం లేదని రోగుల పట్ల అజాగ్రత్తగా ఉంటూ జనంపై ప్రేమ ఉన్నట్లు చుట్టపు చూపుగా వచ్చిపోతున్న శ్రీధర్‌బాబు వ్యవహరి శైలీ ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. వారితో పాటు స్థానిక సర్పంచ్ శ్రీపతి బాపు, ఎంపిపి రాణిబాయి-రామారావు, బిఆర్ఎస్ మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు కేదారి గీత, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, వైద్యులు, వైద్య సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# పంచాయతీల్లో పర్యటించిన జెడ్పీ సీఈవో

*చుంచుపల్లి, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*

శుక్రవారం ఫ్రైడే డ్రైడేలో భాగంగా కలెక్టర్ ఆదేశానుసారం మండల ప్రత్యేక అధికారిణి, జెడ్పీ సీఈవో విద్యాలత విస్తృతంగా పర్యటించారు. మండలంలోని నందాతండా, చుంచుపల్లి తండా, బాబూక్యాంప్, వెంకటేశ్వరకాలనీ, విద్యానగర్ కాలనీ, ప్రశాంతినగర్, గరిమెళ్లపాడులోని, కొత్తగూడెం జిల్లా సెంట్రల్ నర్సరీ లక్ష మొక్కలు అంచనాలతో ప్రశాంతినగర్‌లో ఏర్పాటు చేసిన మెగా నర్సరీని సందర్శించి సూచనలు చేశారు. మండలంలోని అన్ని నర్సరీల్లో బ్యాగ్ ఫిల్లింగ్



పూర్తి అయిన వెంటనే విత్తనాలను నాటి మొక్కలు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆమె వెంట ఎంపీడీవో రమేష్, ఎంపీవో సత్యనారాయణ, ఏపీవో రఘుపతి ఉన్నారు.

## ట్రాఫిక్ రూల్స్‌పై ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన

*కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండ్‌లో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఆర్టీసీ డీఎం పాల్గొని పలు విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది ప్రసన్న ,రాఘవ, నాగేష్, 50 మంది ఆర్టీసీ డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఈ నెల 26న ఆరోగ్య సదస్సు

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*



ఈ నెల 26న ఆదివారం నాడు ఆరోగ్య సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రకృతి ప్రేమికుడు డాక్టర్ బి.కృష్ణయ్య, పర్యావరణ వేత్త మొక్కల వెంకటయ్యలు తెలిపారు. సామాన్యులకు సైతం ఆరోగ్య సూత్రాలను తెలియపర్చాలనే ఉద్దేశంతో, వ్యాధులు, సాధారణ నివారణోపాయాలపై అవగాహనను కల్పించనున్నట్లు తెలిపారు. బుధవారం మొక్కల వెంకటయ్య నర్సరీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రకృతి వైద్యంలోని ఆక్యుపంచర్, ఆక్యుప్రెషర్, కలర్ థెరపీ, మాగ్నెట్ థెరపీ, చిట్కా వైద్యాలపైన సదస్సులో అవగాహనను కల్పించనున్నట్లు తెలిపారు. అల్లోపతితో పాటు ఆల్టర్నేటీవ్ వైద్య విధానాలైన ఆయుష్‌లోనే వివిధ విభాగాలకు చెందిన సీనియర్ వైద్యులు, సంబంధిత శాఖాధిపతులు, ప్రకృతి వైద్యులు, పర్యావరణ ప్రేమికులు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో మహ్మద్ ముస్తఫా, సుగుణారావు, గుండపనేని సతీష్, మొక్కల రాజశేఖర్, కమలారాణి, రాయి లక్ష్మీ, మేదర వెంకటముత్యం, శంకర్‌లు పాల్గొన్నారు.

## మోర రవిపై పీడీ యాక్టు నమోదు చేయడాన్ని ఖండించాలి

**- సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు**

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*



సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ మోర రవిపై పీడీ యాక్టు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించాలని ఎన్డీ నాయకులు పిలుపునిచ్చారు. ఇఫ్టూ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.... జిల్లా కేంద్రంలోని ఇఫ్టూ కార్యాలయంలో ఉన్న రవిని జనవరి 8వ తేదీన అశ్వాపురం పోలీసులు అక్రమంగా, అరెస్టు చేసి రవి దగ్గర అక్రమంగరా ఆయుధం కలిగి ఉన్నాడని, ఎక్కడో దొరికినట్లుగా తప్పుడు కేసు పెట్టి ఖమ్మం జైలుకు పంపించారని, ఈ రోజు తనపై పీడీ యాక్టు నమోదు చేస్తూ చెంచల్‌గూడ జైలుకు తరలించారని, అక్రమంగా అరెస్టు చేసిన రవిపై ఇంత క్రూరమైన పద్ధతి అవలంభించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో కందగట్ల సురేందర్, అవునూరి మధు, గుండాల ఎంపీపీ ముక్తి సత్యం, కొక్కు సారంగపాణి, తోడేటి నాగేశ్వరరావు, గౌని నాగేశ్వరరావు, ఏదులాపురం గోపాలరావులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్, బస్‌షెల్టర్‌ను ఏర్పాటు చేయాలి

*జూలూరుపాడు, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్, బస్ షెల్టర్‌ను ఏర్పాటు చేయాలని అఖిల భారత యువజన సమైక్య నాయకులు కోరారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి షేక్ నాగుల్‌మీరా మాట్లాడుతూ... మండల కేంద్రంలో రెండు సంవత్సరాల నుంచి ఉద్యమం చేస్తున్నా పబ్లిక్ టాయిలెట్స్, బస్టాండ్ ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు మాటలతో కాలాన్ని వెళ్లబుచ్చుతున్నారని ఆయన మండిపడ్డారు. గతంలో రిలే నిరాహార దీక్షలో హామీ ఇచ్చి మర్చిన ఎమ్మెల్యే రాములు నాయక్ ఇప్పటికైనా హామీలు నెరవేర్చాలని కోరారు. పగడాల అఖిల్, చాంద్‌పాషా, గుడిమెట్ల సీతయ్య, గుగులోత్ వంశీ, పసుపులేటి పవన్, డీజే నాగరాజు, ముత్తయ్య, కార్తీక్, నాగరాజు, రామకృష్ణ, హరీష్, సాంబ, శ్రీకాంత్, ప్రసాద్, గణేష్, రాజేష్, రాకేష్, సాయి, వంశీ, శ్రీకాంత్, శివ, గోపాల్, లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

## జీవోనంబర్3ని వందశాతం రిజర్వేషన్లను అమలు చేయాలి

*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*

రాజ్యాంగం 5వ షెడ్యూల్ ఏరియాలోని జీఓఎంఎస్ నంబర్ 3 ద్వారా వందశాతం రిజర్వేషన్లను అమలు జరపాలని సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు భట్టు హుస్సేన్ నాయక్ డిమాండ్ చేశారు. మండలంలో జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ సురేష్ నాయక్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ.. షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతరులు నివాసం కానీ, నియామకం కానీ, భముల క్రయ విక్రయాలు కానీ జరపకూడదని ఈ ఆర్టికల్ నిర్దేశిస్తుందని, అయినప్పటికీ ప్రభుత్వం ఇటీవల బదిలీలు, పదోన్నతులలో భాగంగా 5వ షెడ్యూల్‌ను ఉల్లంఘన చేస్తూ మార్గదర్శకాలు జారీ చేయడంలో షెడ్యూల్ 5లో నివసిస్తున్న ఆదివాసీ గిరిజనుల జీవన మనుగడకు ప్రశ్నార్థకం చేస్తుందని అన్నారు. 2023 బదిలీలు, పదోన్నతుల మార్గదర్శకాలలో ఆన్‌లైన్ ధరఖాస్తుల్లో ఏజెన్సీ ఈ అంశాన్ని పొందుపర్చిన తర్వాతనే పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాం నాయక్, బానోత్ నాగరాజు నాయక్‌లు పాల్గొన్నారు.



## నవోదయ ఉచిత అప్లికేషన్స్, మోడల్ పరీక్షలు

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*

ఐదవ తరగతి చదువుతున్న బాల బాలికలకు నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశానికి ప్రకటన వెలువడింది. ఈ నెల 8వ తేదీ వరకు ఉచితంగా అప్లికేషన్లు, ప్రతీ రోజు సాయంత్రం 5 గంటలకు మోడల్ పరీక్షలు కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లోని నవత బుక్‌స్టాల్, బ్రిలియంట్ కోచింగ్ సెంటర్‌లో నిర్వహిస్తున్నామని కే. రాజేశ్వరరావు తెలిపారు. ఆసక్తి ఉన్న పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు పూర్తి వివరాలకు 9396401400 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షల షెడ్యూల్ విడుదల

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*

జిల్లాలో టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షల షెడ్యూల్ విడుదలైందని డీఈవో ఎన్ఎస్ఎస్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలు ఈ నెల 11 నుంచి 14వ తేదీ వరకు జరుగుతాయన్నారు. 11వ తేదీన ఉదయం, మద్యాహననం వేలల్లో ఎంబ్రాయిడరీ లోయర్ పరీక్షలు ఉంటాయని, టైలరింగ్, ఎంబ్రాయిడరీ హైయర్ గ్రేడ్ పరీక్షలు 12న ఉంటాయని, 13వ తేదీన మూడో పేపర్ పరీక్షలు రాయాలని చెప్పారు. అభ్యర్థులు షెడ్యూల్ ప్రకారం పరీక్షలు రాయాలని, అభ్యర్థులు తమ పరీక్ష హాల్ టిక్కెట్లను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

## సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి : జడ్పీటీసీ

*ములకలపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :*



గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు పూర్తిచేసినా నేటికీ చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో సర్పంచ్‌లు ఆత్మహత్యాయత్నాలతో పాటు నానా ఇబ్బందులు పడుతున్నారని జడ్పీటీసీ సున్నం నాగమణి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాధారంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేసి కాలం గడుస్తున్నా బీఆర్ఎస్ ప్రభుత్వం నేటికీ ప్రజాప్రతినిధులకు బిల్లులు చెల్లించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారికి పెండింగ్ బిల్లులతో పాటు గౌరవవేతనం నెలనెలా ఇచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. ఎండి.అంజుమ్, పుప్పాల హనుమంతు, నాయకులు ఎస్‌కె.ఖాదర్‌బాబా, బూరుగుపల్లి పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగులో నేత్ర పరీక్షలు చేయించుకున్న పేటేటి

*ములకలపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని గుట్టగూడెంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పేటేటి నర్సింహారావు శుక్రవారం కంటి పరీక్షలు చేయించుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని నేత్ర పరీక్షలు చేయించుకుని ప్రజలు కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వనదేవతలను దర్శించుకున్న ఏరియా జీఎం

కొత్తగూడెం, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:
శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం జక్కం రమేష్ దంపతులు, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు సందర్శించి పూజలు చేశారు. రుద్రంపూర్, గౌతంపూర్, ఎర్రగడ్డ, 2 ఇంక్లైన్ ప్రాంతాల్లో కొలువైన వనదేవతలను దర్శించుకొని పూజలు చేశారు. అమ్మవార్ల ఆశీస్సులతో ఏరియాలోని కార్మికులు, వారి కుటుంబ సభ్యులు సురక్షితంగా ఉండాలని, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధజంచాలని కార్మికులందరూ ఆయురారోగ్యాలతో విధులు నిర్వర్తించి ఏరియా పురోగాభివృద్ధికి తోడ్పాటును అందించాలని



కోరారు. ఈ కార్యక్రమంలో వాణి రమేష్, ఏజీఎం సివిల్ సూర్యనారాయణ, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడినడ, ఆలయ కమిటీ సభ్యులు గోపు కుమార్, గట్టయ్య, అజీజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణలో విద్యుత్ సమస్యలు, బ్యాక్‌లాగ్ పోస్టులపై స్పందించాలి

పాల్వంచ, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ సమస్యలు, బ్యాక్‌లాగ్ పోస్టులపై స్పందించాలని జాతీయ రిపబ్లిక్ పార్టీ ఆఫ్ అధ్యక్షుడు, కేంద్ర మంత్రివర్యులు సామాజిక న్యాయశాఖ రాందాస్ అథావలేను జాతీయ మాల ఉద్యోగ సంఘం అధ్యక్షుడు బూర్గుల విజయ భాస్కర్ కోరారు. ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. మాలవిద్యుత్ ఉద్యోగుల సంఘానికి అండదండలు ఉండాలని, మీ ప్రోత్సాహం ఉండాలని, అదే విధంగా జాతీయ స్థాయిలో కూడా మా సంఘానికి మీ పూర్తి మద్దతు ఇవ్వాలని కోరారు.

# బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సత్యవతి దంపతులకు సన్మానం

చుంచుపల్లి, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:



బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి దంపతులు బీజేపీ జాతీయ మీడియా సెల్ కో ఆరినడనేటర్ కేవీ రంగాకిరణ్‌ను నివాసానికి వారు వచ్చారు. ఈ సందర్భంగా కుంజా సత్యవతి దంపతులను రంగాకిరణ్ ఆధ్వర్యంలో శాలువ కప్పి సత్కరించారు. ప్రధాని మోడీ నాయకత్వంలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, అన్ని వర్గాల ప్రజలు బీజేపీ పై ఆసక్తి చూపుతున్నారని, ఆ దిశగా జిల్లాలో బీజేపీ పార్టీ అభివృద్ధిపై రంగాకిరణ్‌తో చర్చించారు. ఈ కార్యక్రమంలో చింతలచెర్వు శ్రీనివాసరావు, రవి, సురేష్‌లు పాల్గొన్నారు.

# మోరె రవిపై పెట్టిన పీడీ యాక్టును ఎత్తివేయాలి

జూలూరుపాడు, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:



మోరె రవిపై పెట్టిన పీడీ యాక్టును ఎత్తివేయాని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఉమర్ డిమాండ్ చేశారు. శుక్రవారం జూలూరుపాడులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నెల రోజుల క్రితం కొత్తగూడెం మా పార్టీ కార్యాలయంలో అరెస్టు చేసి జైలులో నిర్బంధించి అనేక రకాల తప్పుడు కేసులు నమోదు చేశారని, ఇన్ని రోజుల తరువాత మళ్లీ ఇప్పుడు కొత్తగా అక్రమ పీడీ యాక్టు కేసు నమోదు చేసి బయటకు రాకుండా జైలులో నిర్బంధించి మానసికంగా హింసిసునతన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలరావు, వల్లజోఇ రమేష్, రాయల సిద్ధు, కూరాకుల నరసింహారావు, కల్తి నరసింహారావు, బత్తుల గోపాలరావు, జాటోత్ నరసింహారావులు పాల్గొన్నారు.

# వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

## - పాల్వంచ మండల అధ్యక్షుడు గద్దల రమేష్

పాల్వంచ, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:



వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి వస్తుందని, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ పాల్వంచ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ అన్నారు. శుక్రవారం పాల్వంచలోని అంబేద్కర్ సెంటర్‌లో వజ్ర హోటల్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి తీసుకురావడానికి ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరాచక పాలన గురించి ప్రతీ పేదవాడికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ప్రతీ ఒకనకరూ గడపగడపకు తిరిగి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాపా మురళి, మంగయ్య, మధు, గిరిప్రసాద్, సురేష్‌లు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:



మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. ఈ మేరకు కరపత్రాలను విడుదల చేశారు. అసెంబ్లీలో ప్రకటించిన మూడు వేల వేతనం కోడి గుడ్ల సమస్యలపై వంట గ్యాస్, మెనూ ఛార్జీలు వీటన్నిటిపై ప్రభుత్వానికి తెలియపర్చి లేవనెత్తలని ఇందిరాపార్కులో ఛలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలని కోరారు. సత్తెనపల్లి విజయలక్ష్మీ, సరళ, ప్రభావతి, నరసమ్మ, కాంతి, పుష్ప, సుజాత, రాంబాయిలు పాల్గొన్నారు.

# తెలుగు అగ్రశ్రేణి సినీ దర్శకుడు విశ్వనాథ్ మృతికి పువ్వాడ సంతాపం

కొత్తగూడెం, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:



ప్రముఖ సినీదర్శకుడు, కళాతపస్వీ కే.విశ్వనాథ్ మరణం పట్ల రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తెలుగు సినీదర్శకుల్లో విశ్వనాథ్ అగ్రగణ్యుడని మంత్రి పువ్వాడ కొనియాడారు. తెలుగు సంస్కృతికి, భారతీయ కళలకు తన సినిమాల ద్వారా గుర్తింపును తీసుకొచ్చారు. ఆయ దర్శకత్వంలో వచ్చిన సినిమాలు, సినీ సాహిత్యానికి, సంప్రదాయ సంగీతానికి, కళలకు ముఖ్యంగా తెలుగు చలనచిత్ర రంగానికి ఎనలేని కీర్తి ప్రతిష్టలను తీసుకొచ్చారన్నారు.

# రక్షిత్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎడవల్లి

చుంచుపల్లి, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:
సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాయల శాంతయ్య మనుమడు రక్షిత్ జన్మదిన వేడుకల్లో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బొమ్మిడి మల్లికార్జున్, నూకల రంగారావు, ఆంతోటి పాల్, పల్లపు వెంకటేశ్వర్లు, జరీనా, వాలి, కొప్పుల రమేష్, బత్తుల వెంకటేశ్వరరావు, చంద్రగిరి సత్యనారాయణ, వేలేటి వెంకటేశ్వర్లు, కాలం నాగభూషణం, పంచాల నాగభూషనం, జక్కుల శ్రీనివాస్, రాం నాయక్, కొండ వెంకన్న గౌడ్, యూత్ నాయకులు శనగ లక్ష్మన్, భూక్యా శ్రీనివాస్, ఫక్రుద్దీన్‌లు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలి

## - బీఎస్పీ ఆధ్వర్యంలో

## ఖాళీ బిందెలతో నిరసన

కొత్తగూడెం, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:
జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీలో తాగునీటి సరఫరా మరీ దారుణంగా ఉందని, దాహంతో ప్రజలు అల్లాడుతున్నారని, నివారణ చర్యలు చేపట్టాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం సంబంధిత



అధికారులకు ఖాళీ బిందెలను అందజేసి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. జిల్లా కేంద్రంలో నీటి ఎద్దడి దారుణంగా ఉందని, వచ్చే వేసవిలో మరింత ఇబ్బందులు వచ్చే అవకాశాలు లేకపోలేదని, అధికారులు ఈ విషయంపై దృష్టి సారించాలని కోరారు. ప్రజా సమస్యలపై స్పందించకపోతే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, శారద, సుశీల, సతీష్, శీలం అఖిల్, బానోత్ అనీల్ పాల్గొన్నారు.

# ఆదానీ, అంబానీలకు ప్రధాని మోదీ ఊడిగం చేస్తున్నారు

**-బీజేపీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం**

**-సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాగం హేమంతరావు ధ్వజం**



*ములకలపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :* ఆదానీ, అంబానీ వంటి కార్పోరేట్ దిగ్గజాలకు దేశప్రధాని నరేంద్రమోదీ ఊడిగం చేస్తూ బీజేపీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాగం హేమంతరావు ధ్వజమెత్తారు. శుక్రవారం మండలకేంద్రమైన ములకలపల్లిలో శుక్రవారం జరిగిన సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ప్రజలకు చెందాల్సిన జాతీయ సంపదను కార్పోరేట్లకు కట్టబెడుతూ దేశం దివాళా తీసే పరిస్థితికి మోడీ పాలన దిగజారిందన్నారు. ప్రజాసంక్షేమాన్ని విస్మరించి కార్పోరేట్ల చెప్పుచేతల్లో ఉన్న మోడీని రానున్న కాలంలో ప్రజలు గద్దె దింపేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉపాధిహామీ పథకానికి భారీ కోతలు పెడుతూ నిర్వీర్యం చేసే కుట్రలకు తెరలేపారని, ఈ పథకానికి రూ. 2.68లక్షల వేల కోట్లు డిమాండ్ ఉండగా కేవలం 68వేల కోట్లను మాత్రమే కేటాయించి పేదల కడుపు కొట్టారని, ఆహార సబ్సిడీ ఎరువుల సబ్సిడీని ఎత్తివేసి రైతులను రోడ్లపాలు చేసే చర్యలకు పూనుకున్నారని మండిపడ్డారు. నల్లచట్టాలు రద్దు చేస్తున్నామని ప్రకటించడం మోడీ దొడ్డిదారిన వాటిని అమలుచేస్తున్నారని, విద్యుత్ రంగాన్ని ప్రయివేటుపరం చేసేందుకు పావులు కదుపుతున్నారని, ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని అమలుచేసేందుకు బీజేపీ దేశాన్ని ప్రమాదంలోకి నెట్టేసే ప్రయత్నం చేస్తుందన్నారు. నరాటి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల నరసయ్య, గుత్తుల సత్యనారాయణ, ముత్యాల విశ్వనాథం, సరెడ్డి పుల్లారెడ్డి, సారయ్య, లక్ష్మికుమారి, వెంకటేశ్వరరావు, సలీం, వెంకటేశ్వరరావు, రవికుమార్, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, నరేంద్రకుమార్, ఎల్లయ్య, శంకర్, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్, స్టేషన్‌లో కోర్టు కాఫీలు అందజేసిన ఆదివాసీ జేఏసీ నేతలు

*ములకలపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :* మండల పరిధిలోని పూసుగూడెం రెవెన్యూ సర్వే 241లో పోడు గాని ప్రభుత్వ భూమిలో సోయం గంగులు గ్రామవిషయంపై తహశీల్దార్, స్టేషన్‌లో ఏఎస్సైలకు శుక్రవారం హైకోర్టు కాపీలను రాష్ట్ర ఆదివాసీ జేఏసీ నాయకులు అందజేశారు. ములకలపల్లి మండలం పూసుగూడెం రెవెన్యూలో 241 సర్వేలో ప్రభుత్వ భూమి 1940 నుంచి సేత్వార్ నుంచి ఇప్పటివరకు ప్రభుత్వ భూమిగా నమోదై ఉందని, కానీ గతంలో పనిచేసిన తహశీల్దార్, సిబ్బంది కుమ్మక్కై పోడు గాని ప్రభుత్వ భూమిని పోడు అయినట్లు తప్పుడు నెంబర్లు సృష్టించి 1954 నుంచి వారసత్వ భూమి అని తప్పుడు పట్టాలు పొంది సదరు భూమిపై భద్రాచలం మొబైల్ కోర్టును ఆశ్రయించి జడ్జిని డబ్బుతో మ్యానేజ్ చేసి ఆర్డర్ తీసుకుని చేశారని హైకోర్టులో పిటిషన్ వేయగా హైకోర్టు రిట్ పిటిషన్, సీఆర్‌పీ కౌంటర్ పిటిషన్ల కాపీలు తహశీల్దార్, ఏఎస్సైలను కలిసి అందించడం జరిగిందని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ఊకే ముక్తేశ్వరరావు, బాడిశ భిక్షందొర, సోయం బాబూరావు, సోయం సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, పదం నాగరాజులు తెలిపారు. తప్పుడు ఆర్డర్లు ఇస్తున్న మొబైల్ కోర్టు జడ్జిని తక్షణమే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. గతంలో గ్రీవెన్స్‌లో తప్పుడు పట్టాదారు పాస్‌బుక్‌లను రద్దు చేయాలని ఇచ్చిన ఫిర్యాదుపై తక్షణమే స్పందించి పట్టాలు రద్దుచేయాలని వారు కోరారు.



## సరోజిని వృద్ధాశ్రమంలో అన్నదానం

*భద్రాచలం ప్రభాతవార్త:*




ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు సతీమణి బందు శారద ద్వితీయ వర్ధంతి సందర్భంగా శుక్రవారం భద్రాచలం కూనవరం రోడ్డులో గల సరోజిని వృద్ధాశ్రమంలో 120 మంది వృద్ధులకు భోజన ఏర్పాట్లు చేశారు. ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ డివిజన్ కమిటీ సభ్యులు, పెన్షనర్లుల పర్యవేక్షణలో నిర్వహించారు. రాష్ట్ర నాయకులు ఎంవీఎస్ నారాయణ, డివిజన్ ఉపాధ్యక్షులు సుబ్బయ్య చౌదరి తదితరులు పాల్గొని ప్రసంగించారు. శారద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కెఎస్ఎల్‌వి ప్రసాద్, నాళం సత్యనారాయణ, వై.మంగయ్య, శివప్రసాద్, మురళి కృష్ణ, దాసు, రాము, ఏటకాని సత్యనారాయణ, కాశయ్య, దుర్గా ప్రసాద్, అక్కయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. వృద్ధాశ్రమం నిర్వహకులు సరోజమ్మ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో శారద కుటుంబ సభ్యులు, బంధువలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**-బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ గూటికి వలసల పర్వం**



*అశ్వాపురం,ఫిబ్రవరి03,ప్రభాతవార్త.* కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య,బట్టీలగుంపు సర్పంచ్ బట్టా సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి.మండలంలోని పాములపల్లి-బట్టీలగుంపు వార్డుసభ్యురాలు పొడుతూరి పద్మతో పాటు 50కుటుంబాల వారికి పార్టీ యువనేత బట్టా విజయ్‌గాంధీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు నచ్చక,స్థానికంగా అనుసరిస్తున్న భూదందాలు, సెటిల్‌మెంట్లు, దోపిడీ విధానాలు,ఒంటెద్దు పోకడలను భరించలేక బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు.రాబోయేరోజుల్లో మరెన్నో చేరికలు వుంటాయని,నిత్యం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా వుండే నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తమశక్తి వంచన లేకుండా కృషిచేసి రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి,గొందిగూడెం మాజీ సర్పంచ్ కాకా రాములు,మల్లెలమడుగు ఎంపీటీసీ బేతం రామకృష్ణ,బీసీసెల్ మండల అధ్యక్షులు బచ్చు వెంకటరమణ,ఎస్సీసెల్ మండల అధ్యక్షులు మచ్చా నర్సింహారావు,సీనియర్ నాయకులు గుర్రం చెన్నయ్య,బొర్రా భద్రయ్య,పాయం వెంకటేశ్వర్లు,బొర్రా శ్రీను,యువజన నాయకులు బొల్లినేని సురేష్,చింతా రవి,బట్టా జితేందర్,సప్కా చినవీరయ్య,ఊకె లక్ష్మీనారాయణ,ఇర్పా లక్ష్మణ్, పొడుతూరి కన్నయ్య,రాంబాబు,కొమరం గణేష్,కొర్సా వెంకటేశ్వర్లు,కోపిరి బిక్షం,పూనెం జోగారావు,ఇర్పా రాంబాబు,తాటి నాగార్జున,పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు కడారి నవీన్,ముర్రం రాంబాబు,బొర్రా సత్తి,గుండె సాయి,కొర్సా వెంకటేష్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో పోలీసు కమీషనర్ ఆకస్మిక పర్యటన

*కారేపల్లి, ప్రభాతవార్త, పిబ్రవరి 3*



కారేపల్లిలో శుక్రవారం ఖమ్మం పోలీసు కమీషనర్ విష్ణు ఎస్ వారియర్ ఆకస్మిక పర్యటన నిర్వహించారు. పోలీసుస్టేషన్ పక్కన గల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించటంతో పాటు కారేపల్లిలో ఏర్పాటుచేసిన 24 సిసి కెమెరాలకు సంబందించి పోలీస్‌స్టేషన్‌లో రిబ్బన్ కట్ చేసారు. సర్కిల్ ఇన్స్‌పెక్టర్ పాత కార్యాలయానికి పునురుద్దరణ పనులు చేపట్టి అన్ని హంగులతో తీర్చిదిద్దారు. అనంతరం సిఐ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఎసిపి బస్వారెడ్డి, కారేపల్లి సిఐ ఆరీఫ్ ఆలీఖాన్, ఎస్ఐ రామారావు పాల్గొన్నారు.

## పినపాకను బహుమతిగా ఇస్తాం

**- బీజేపీ పినపాక అసెంబ్లీ కన్వీనర్ పున్నం భిక్షపతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి3:*



పినపాక అసెంబ్లీ స్థానాన్ని కైవసం చేసుకొని రాష్ట్ర పార్టీకి బహుమతిగా ఇస్తామని బీజేపీ పినపాక అసెంబ్లీ కన్వీనర్ పున్నం భిక్షపతి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణలో రానున్నది బీజేపీ ప్రభుత్వమే అన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం ప్రతికార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. తొలుత పార్టీ కార్యాలయం ఎదుట పార్టీ పతాక ఆవిష్కరణను పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శులు ఎడ్లపల్లి శ్రీనివాస్, భూక్యా సీతారాంనాయక్, భూక్యా దివ్యశ్రీ, ఈసాల వెంకటేశ్వర్లు, మేరుగు రవీంద్రనాద్, కొండి ప్రభాకర్, కట్టా నారాయణమూర్తి, బీరా రమేష్, పల్లపు కిషోర్, అనాబత్తుల వెంకన్న, పోలెబోయిన ప్రభాకర్, ఎర్రోజు నాగమణి, సిలివేరి రేణుక, కుంజా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పంచాయతీపాలనపై అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి3:* మణుగూరు పట్టణంలోని ఎక్సలెంట్ పాఠశాల విద్యార్థు లకు సమితిసింగారం పంచాయతీ కార్యాల యంలో పంచాయ తీపాలనపై శుక్రవారం అవగాహన కల్పించారు. 5వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశంలో ఉన్న విషయాలను నేరుగా పంచాయతీ సర్పంచ్, అధికారుల ద్వారా తెలియజేయాలనే సంకల్పంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎక్సలెంట్ విద్యాసంస్థ కరస్పాండెంట్ ఎండీ. యూసఫ్‌షరీఫ్ తెలిపారు. పంచాయతీ కార్యాలయంలో జరిగే పరిపాలనా విధానాన్ని బచ్చల భారతి విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు, శానిటేషన్, వీధిద్వీపాలు, ఇంటిపన్ను తదితర అంశాలపై పంచాయతీ కార్యదర్శి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉష, మానస తదితరులు పాల్గొన్నారు.

## విరబూసిన స్వర్ణకమలం విశ్వనాథం

*కొత్తగూడెం, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:* కళాతపస్వీ, దర్శక దిగ్గజయం, విరబూసిన స్వర్ణకమలం కే.విశ్వనాథం మృతి పట్ల బీఆర్ఎస్ లోక్‌సభాపక్ష నేత, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేసి సంతాపం తెలిపారు. భారత చలనచిత్ర పరిశ్రమలో విరబూసిన స్వర్ణ కమలం అని కొనియాడారు. సామాజిక స్పృహ ఉన్న గొప్ప వ్యక్తి అని అన్నారు. తన చిత్రాలు ద్వారా ప్రజల్ని ఎంతో చైతన్యవంతం చేశారని, సృజనాత్మక దర్శకునిగానే కాకుండా బహుముఖ ప్రజ్ఞాశాలిగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమ ఒక పెద్ద దిక్కును కోల్పోయిందన్నారు. ఆయన రూపొందించిన ప్రతీ సినిమా ఒక అద్భుతమైన కళాఖండమని అన్నారు. వారి కుటుంబ సభ్యులు, అభిమానులకు ఎంపీ నామా తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

# తెలంగాణలో అధికారమే లక్ష్యంగా పార్టీని బలోపేతం చేయాలి

## జిల్లా అధికార ప్రతినిధి

## వెంకట నారాయణ యాదవ్

ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 3, (ప్రభాతవార్త) : భారతీయ జనతా పార్టీ ఖమ్మం కార్పొరేషన్ 53వ డివిజన్‌లోయ బీజేపీ నేతల అధ్యక్షతన 143, 144, 145, 147, 148 నెంబర్ల గల బూత్ కమిటీల పూర్తిస్థాయి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా నాయకులు టూ టౌన్ ప్రబారి సుదర్శన్ మిశ్రా పాల్గొని మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... 53వ డివిజన్‌లో ఉన్నటువంటి మొత్తం 6పోలింగ్ బూతులలో భాజపాను బలోపేతం చేయాలని త్రిపి పోలింగ్ బూత్‌లోనూ కమిటీలు వేయాలని రాష్ట్ర పార్టీ



ఆదేశాల మేరకు పార్టీని మరింత పటిష్టపరిచేందుకు శుక్రవారం 53వ డివిజన్‌లో సమావేశం నిర్వహించారన్నారు. టూ టౌన్ ప్రభారీగా సుదర్శన్ మిశ్రాని జిల్లా పార్టీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ నియమించారని తెలిపారు. రాబోయే ఎన్నికల వరకు పార్టీ కమిటీని ప్రతి బూతు స్థాయిలో మరింత పటిష్ట పరిచి మెరుగైన ఫలితాలు సాధిస్తామని తెలిపారు. ఆ దిశలోనే మేము పయనిస్తున్నామని ప్రతి బూతును సందర్శించి ప్రజలను, యువతను, అభిమానులను, కార్యకర్తలను, నాయకులను కలిసి పార్టీలో చేర్చుకొని పార్టీకి మరింత పటిష్ట పరిచే స్థితిలో పనిచేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఈ 53వ డివిజన్‌లో పలువురు నాయకులు రాబోయే రోజుల్లో చేరికలు ఉంటాయని పార్టీ మరింత పటిష్ట స్థితికి చేరుతుందని తెలిపారు. ఈ డివిజన్‌లో కాషాయపుమయం చేయడమే మా లక్ష్యమని తెలిపారు. ఆ దిశలోనే మా కార్యక్రమాలు మా కార్యరచన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ అధ్యక్షులు తాజ్‌నూత్ భద్రం, డివిజన్ నాయకులు ఎస్‌కె ఆసిఫ్,కంచర్ల వెంకటేశ్వర్లు, మలీదు మల్లికార్జున్, తొండపు రవీందర్, వీరితో పాటు మరి కొంతమంది బీజేపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.




## భద్రాద్రి జిల్లా స్థాయిలో నవోదయ మోడల్ పరీక్ష

సారపాక ప్రభాతవార్త: గత 17 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం నవోదయలో సీట్లు సాధిస్తున్న సారపాక బ్రిలియంట్ నవోదయ కోచింగ్ వారి ఆధ్వర్యంలో ఈ సంవత్సరం కూడా 2022-23 సంవత్సరంలో జరగబోయే నవోదయ మెయిన్ పరీక్ష రాయబోయే విద్యార్థులకు పరీక్షపై అవగాహన కల్పించుటకు ఈ నవోదయ మోడల్ పరీక్షను సారపాక బ్రిలియంట్ నవోదయ కోచింగ్ వారు ఈనెల 5వ తేదీన ఆదివారం ఉదయం 9:30 గంటలకు సారపాక బ్రిలియంట్ స్కూల్, కాలేజ్ నందు నిర్వహించనున్నట్లు బ్రిలియంట్ నవోదయ కోచింగ్ ఛైర్మన్ బిఎన్‌ఆర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. మెంటల్ ఎబిలిటీ, మ్యాథ్స్, లాంగ్వేజ్‌పై ఈ మోడల్ పరీక్ష ఉంటుందని, ఈ అవకాశాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 5వ తరగతి చదువుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్, ఇంగ్లీష్, తెలుగు మీడియం విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు. ఈ పరీక్షలో మొదటి రెండు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇవ్వనున్నట్లు కూడా బిఎన్‌ఆర్ తెలియజేశారు. నవోదయ మోడల్ పరీక్ష రాయబోయే విద్యార్థులు ఒక్కరోజు ముందుగా తమ పేర్లను బ్రిలియంట్ స్కూల్, కాలేజ్ నందు నమోదు చేసుకోవాలని, పూర్తి వివరాల కొరకు బ్రిలియంట్ స్కూల్ సారపాక సెల్:9866283566, 7675040619 నెంబర్లకు సంప్రదించాలని అన్నారు.

# ప్రతిష్ఠాపన విగ్రహాలకు పూజలు గ్రామోత్సవం

-మూడోరోజు కొనసాగిన ప్రత్యేక పూజలు

మధిర, ఫిబ్రవరి3(ప్రభాతవార్త) మధిర పట్టణంలోని వైరానది సమీపంలో వేంచేసి ఉన్న మహిమాన్విత కాశీపవిత్రత కలిగిన శ్రీమృత్యుంజయస్వామి వారి ఆలయంలో ధ్వజస్థంబ ప్రతిష్ఠామహోత్సవ ప్రత్యేక పూజలు శుక్రవారం మూడోరోజు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు నేతృత్వంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన యాగశాలలో ఆలయ అర్చకులు రాయప్రోలువెంకట సత్యనారాయణశర్మ పర్యవేక్షణలో ఆగమ ప్రవరగ్రహిత బ్రహ్మశ్రీ



అవధానుల అనిల్‌కుమార్‌శర్మ బ్రహ్మత్వంలో వేదపండితులు ప్రత్యేక హోమాలను నిర్వహించారు. ఆలయంలో నూతనంగా ప్రతిష్ఠించనున్న గణపతి, సుబ్రహ్మణ్య, పంచముఖ ఆంజనేయ, కాలభైరవ, నందీశ్వర, చండీశ్వర, ఆదిత్యాధి నవగ్రహ ఆలయజీవధ్వజ శిఖర యంత్రాలకు పంచామృతాలతో అభిషేకం, అనంతరం జలాభిషేకంలను నిర్వహించారు. సాయంత్రం ఈవిగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలలో కోలాటనృత్యాలు, మంగళవాయిద్యాలతో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. శనివారం నాలుగవరోజు నిత్యపూజలు హోమాలు నిర్వహించడం జరుగుతుందని, 5న ఆదివారం ఉ.9.06ని.లకు ధ్వజస్థంబ ప్రతిష్ఠతో పాటు ఉపాలయాలలో విగ్రహాల ప్రతిష్ఠకార్యక్రమాలను నిర్వహించన ున్నారు. అనంతరం మహాఅన్న వితరణ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆలయఛైర్మన్ తెలిపారు. భక్తులు ఈవైధిక పూజాకార్యక్రమాలు, ప్రతిష్ఠాపన కార్యక్రమాలలో పాల్గొనాలని ఆయన కోరారు.



## పొంగులేటి' అభిమానుల శ్రమదానం

మధిరటౌన్,ఫిబ్రవరి3(ప్రభాతవార్త)



మధిర పట్టణం నుండి మడుపల్లికి వెళ్ళు రహదారిపై ఏర్పడిన గుంటలను గ్రామానికి చెందిన మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమా నులు శ్రమదానంతో గ్రావెల్‌తో పూడ్చే పనులను శుక్రవారం చేపట్టారు. ఈరహదారిపై పలు ప్రాంతాలలో రోడ్డు కొట్టుకుపోయి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా, ప్రమాదాలకు నెలవుగా మారడంతో తమవంతు బాధ్యతగా శ్రమదానం చేసామని మాజీసర్పంచ్ వేల్పులబుజ్జి, అన్నవరపుశివాజి, బుచ్చయ్య, కనకపూడిప్రబోజి, వల్లంకొండబజారు, బెనర్జి, పీట్లపుల్లారావు, చింతలవీరబాబు,గోపిరాజు తదితరులు తెలిపారు.

## న్యాయవాద దంపతులపై దాడిచేసిన వారిని శిక్షించాలి

### హోం మంత్రికి వినతిపత్రం అందజేత

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త ఖమ్మం నగరంలోని న్యాయవాద దంపతులైన మోజెస్ కృష్ణ ఫర్ అనురాధ దంపతులపై అమానుషంగా భౌతిక దాడి చేసిన సీపై నేలకొండపల్లి మండల కార్యదర్శి కర్నాటి భానుప్రసాద్, అతని అనుచరులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ రాష్ట్ర హోం మంత్రి మహ్మద్ అలీని బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక ఛైర్మన్ డాక్టర్ కెవి కృష్ణారావు, కన్వీనర్ గుంతేటి వీరభద్రం, కో కన్వీనర్లు షేక్ అబ్దుల్ రహమాన్, బాణోత్ భద్రునాయక్, పద్మాదారి, ఆర్‌పిఐ పార్టీ ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ నగరికంటి సంజీవరావు, పెరుగు వెంకట రమణ యాదవ్, గుండెపోగు అఖిల్, ఐక్య వేదిక మహిళా నాయకులు ఉపేంద్ర నాయక్, రమ్య తదితరులు పాల్గొన్నారు.



# జాన్సన్‌కిడ్స్‌లో ఘనంగా ఎల్లోడే సంబురాలు

ఖమ్మం విద్యావిభాగం, ప్రభాతవార్త స్థానిక జాన్సన్‌కిడ్స్ స్కూల్‌లో ఎల్లో డే సంబురాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పిల్లలు పసుపు రంగు దుస్తులు ధరించి పలు రకాల పసుపు రంగు వస్తువులతో పాఠశాలను అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సౌభాగ్య మాట్లాడుతూ.. పసుపు రంగు అనేది





ఆనందానికి చిహ్నం అన్నారు. జీవితంపై నమ్మకాన్ని, ఆనందాన్ని, ఆశల్ని పెంపొందించేందుకు పసుపు రంగు ప్రతీకగా ఉంటుందని తెలిపారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, మానసిక ధైర్యాన్ని పెంపొందించడం కోసం తమ పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి,ఉమ పిల్లలకు,తోటి ఉపాధ్యాయులకు ఎల్లోడే శుభాకాంక్షలు



తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




## మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

**-మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ**

*మణుగూరు ఫిబ్రవరి,జనవరి 03 ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలోని 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను తెలంగాణ మైనార్టీ సబ్సిడీ రుణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఈ నెల 7వ తేదీ మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మణుగూరు మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సంబధిత ఒరిజినల్ సర్టిఫికెట్స్ ( ఆదార్ కార్డ్,రేషన్‌కార్డ్,ఆదాయపు సర్టిఫికెట్,పాన్‌కార్డ్, విద్యా అర్హత,వృత్తి నైపుణ్యత కలిగిన సరిఫికెట స్‌తో) ఉదయం 10గంటలకు హాజరుకావాలని తెలిపారు.

## నెల్లిపాకలో ఆటో చోరీ

*అశ్వాపురం,ఫిబ్రవరి03,ప్రభాతవార్త.*



మండలపరిధిలోని నెల్లిపాకలో గురువారం అర్ధరాత్రి పర్సబోయిన నాగరాజు ఆటో చోరీకి గురయింది. ఇంట్లో పార్కింగ్‌చేసిన ఆటోనెంబర్ టిఎస్28టి-2806చోరీకి గురైనట్లు బాధితుడు శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా,ఎస్సై జితేందర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. నా జీవనాధానం ఆటోనని ఎవరికైనా తెలిస్తే 9676373207, 6281559565నెంబర్లుకు తెలియజేయాలని బాధితుడు కోరాడు.

## అశ్వాపురం తహాశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఎం.ఎ రాజు

*అశ్వాపురం,ఫిబ్రవరి03,ప్రభాతవార్త.*



అశ్వాపురం తహాశీల్దార్‌గా శుక్రవారం ఎం.ఎ రాజు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ తహాశీల్దార్‌గా విధులు నిర్వర్తించిన వి సురేష్‌కుమార్ జిల్లా కలెక్టరేట్‌కు బదిలీకాగా,ఆయన స్థానంలో అక్కడ పనిచేసిన రాజు ఇక్కడికి బదిలీపై వచ్చారు. మండల రేషన్ డీలర్లు కొడాలి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో, శ్రీ శివ కామేశ్వరి ట్రేడర్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు ఆధ్వర్యంలో తహాశీల్దార్‌ను కలసి శుభాకాంక్షలు తెలిపి,పుష్పగుచ్ఛం అందజేశారు.

## మణుగూరు ఏరియా జీఎంను కలిసిన ఇఫ్టూ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి3:*

సింగరేణి సంస్థ మణుగూరుఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను శుక్రవారం ఏరియా ఇఫ్టూ నాయకులు కలిశారు. ఇటీవల నూతనంగా జీఎంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ.నాసర్‌పాష, ఆంగోత్ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.



## ఏసీడీ చార్జీల భారం ప్రజలపై మోపొద్దు

**- రైతులకు 24గంటలు విద్యుత్ సరఫరా చేయాలి**

**- సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి3:*



ఏసీడీ చార్జీల పేరుతో ప్రజలపై అదనపు భారం మోపవద్దని, సామన్యులపై రాష్ట్రప్రభుత్వం దొంగచాటుగా విద్యుత్ చార్జీల భారం మోపడం సరికాదని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక శ్రామికభవన్‌లో విలేకరులతో మాట్లాడారు. నెలవారీ కరెంటు బిల్లుల్లో ఏసీడీ చార్జీల పేరుతో అదనంగా వసూళ్ల చేయడం దారుణమని, ప్రజల నుంచి అధికచార్జీలు వసూళుచేస్తున్నారని వెంటనే ఏసీడీ చార్జీలు నిలిపివేయాలన్నారు. 30రోజులకు రీడింగ్ తీయాల్సిన బిల్‌కలెకర్లు 40రోజులకు రీడింగ్ తీయడంతో రీడింగ్ పెరిగి స్లాబ్‌రేటు మారిపోంతుందన్నారు. ఇది కూడా ఒకరకమైన దోపీడీనే అన్నారు. శాసనసభ్యులకు విలాసవంతమైన కార్యాలయాలు నిర్మించారని, ఈ భవనాలు నిర్మించినప్పటి నుంచి ఇప్పటివరకు కరెంటు బిల్లు చెల్లించిన దాఖలాలు లేవని ఆయన అన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులకు విద్యుత్ నిలిపివేయాలన్నారు. వేసంగి పంటకు విద్యుత్ కొరత లేకుండా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. 24గంటలు నాణ్యమైన విద్యుత్ ఇస్తామన్న రాష్ట్రప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రతిరోజు 3గంటలకు మించి విద్యుత్ సరఫరా లేకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏజే.రమేష్, జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి కొడిశాల రాములు, సీనియర్ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## రైతులు రుణాలను సకాలంలో చెల్లించాలి

**-సొసైటీ అద్యక్షులు కుర్రి నాగేశ్వర్‌రావు**

*మణుగూరు ఫిబ్రవరి,జనవరి 03 ప్రభాతవార్త:*



రైతులు సహకార సొసైటీ నుండి తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పాడాలని మణుగూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సొసైటీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వర్‌రావు,ఎజీయం,పి.వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం వ్యవసాయ సంఘ కార్యాలయంలో కుర్రి నాగేశ్వర్‌రావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా బ్యాంక్(డిసిసిబి) ఎజీయం,పి.వెంకటేశ్వర్లు,డిసిసిబి మణుగూరు బ్రాంచ్ మేనేజర్ హాజరై పిఏసిఎస్ సిబ్బందితో మాట్లాడారు. సంఘంలో ఉన్న దీర్ఘకాలిక,స్వల్పకాలిక రుణాలను, రైతుల దగ్గర నుండి రావాల్సిన వడ్డీలు,అసలు తప్పనిసరిగా ఈ ఆర్థిక సంవత్సరంలో వసూలు చేయాలన్నారు. రైతులు వారు తీసుకున్న ఏ రకమైన రుణాలు కాని సకాలంలో చెల్లించినట్లైయితే ప్రభుత్వం నుండి వచ్చే వడ్డీ రాయితీని పొంద వచ్చునన్నారు. ఈ సమావేశంలో కార్యదర్శి టి.జాన్షదాస్,సిబ్బంది తీజుద్దీన్,రాఘవులు,శివ,సతీష్ పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా జీఎంను కలిసిన ఏఐటీయూసీ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి3:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జీఎం కార్యాలయంలో కలిశారు. ఇటీవల నూతన జీఎంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్, ఎంవీ.రామనర్సయ్య, కందిమల్ల రామయ్య, సుబానీ, గొప్ప సుధాకర్, డి.మల్లేష్, అలీ, బొక్కా శ్రీనివాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరు ఏరియా జీఎంను కలిసిన బీటీపీఎస్ సీఈ బిచ్చన్న

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి3:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్‌ను శుక్రవారం స్థానిక జీఎం కార్యాలయంలో భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) చీఫ్ ఇంజనీర్ బి.బిచ్చన్న కలిశారు. ఇటీవల నూతనంగా ఏరియా జీఎంగా బాధ్యతలు స్వీకరించిన రామచందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసినట్లు తెలిపారు. ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, బీటీపీఎస్ ఎస్ఈ సూర్యనారాయణ, డీఈ జే.జీ.నారాయణ, ఏడీఈ ధీరేంద్రనాద్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

**- టీబీజీకేఎస్ మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి3:*



సింగరేణి కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తానని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఓసీని సందర్శించి అక్కడి కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆయన దృష్టికి కార్మికులు తీసుకువచ్చిన సమస్యలను వెంటనే యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. అనంతరం అక్కడ శ్రీసమ్మక్క-సారలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి నాయకులు అబ్దుల్ రవూఫ్, ఇంతియాజ్‌పాషా, సాగర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# మిత్రమా..పోరాట స్ఫూర్తి నిదర్శనం





టేకులపల్లి,ప్రభాతవార్త: మనస్పర్ధలు లేని మానవ జీవితం మొదలైన నాటి నుండి నీవు మనం మిత్రులం మనకు ఎప్పుడు ఎటువంటి భాష,స్నేహా భేధాభిప్రాయాలు లేవు. అటువంటి మనకలయిక నుండి నువ్వు భూవినుండి దివికేగటం మాకేంతో బాధకరం నీవులేని ఈ మా స్నేహంలో ఎన్నడికి లోటు కనిపిస్తుంది.దివికేగిన నేస్తామా నీ ఆత్మ శాంతిచేకురాలి.ఇదే మా నివాళి అంటూ 1999 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పదోవతరగతి విద్యార్థులు వారి మిత్రులని తలచుకొని రోదించిన హృదయ విషాదకర ఘటన ఇది.టేకులపల్లి మండలం లక్యతండా గ్రామానికి చెందిన ముప్పారపు రవిరెడ్డి (38) బ్రేయిన్ స్ట్రోక్‌తో మృతిచెందడంతో ఆయన మృత దేహానికి శుక్రవారం మిత్రులు నివాళి ఆర్పించి వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

**బీఆర్ఎస్ నివాళ్ళి..**

లక్యతండా నివాసి ముప్పారపు రవిరెడ్డి మరణంపై ఆ ప్రాంత ప్రజలకు మనోధైర్యం కల్పిస్తూ ఆయన మృతదేహానికి మాజి ఎంపీ పోంగులేటి శ్రీనివాసరెడ్డి, జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్యలు నివాళులర్పించారు. రవిరెడ్డి చిన్న నాటి నుండి కూడా మృదు స్వభావి ఆప్త మిత్రుడని కష్టాల్లో ఉన్న ప్రజలకు ఎల్లవేలల అపన్న హస్తం అందించే వాడని అవి తన తండ్రి ముప్పారపు నాగిరెడ్డి వారి నుండి వచ్చిన అలవాటని అటువంటి రవిరెడ్డి వారితండ్రి మరణం నుండి కూడా కోల్కోని ఇంతకాలం ఇ బోడు ప్రాంత ప్రజలకు అండదండగా నిలుస్తూ వారి కష్టాలకు హృద్రెగులై బ్రైయిన్ స్ట్రోక్‌తో చనిపోవడం ఈ ప్రాంత ప్రజలకు బాధకరమని ఈ ప్రాంత ప్రజల తరపున వారికి మా నివాళి ఆర్పిస్తున్నమని వారి వలే ఈ ప్రాంత ప్రజలకు మేము ఎల్లప్పుడు అండగా ఉంటామని వారు అన్నారు. ఆనంతరం మృతదేహాంపై పులమాలలు వేసి నివాళులర్పించారు.

**ఆప్త మిత్రున్ని కోల్పోయా..**

అక్షర జ్ఞానం నేర్చుకునే నాటి నుండి అభివృద్ధి చేందేవరకు అండగా ఉన్నా రవిరెడ్డిని కోల్పోవడం నాకు పెద్ద విషాదమని తెలంగాణ ట్రైబర్ వెల్ఫైర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అద్యక్షుడు ఇస్లావత్ లక్ష్మణ్అన్నారు. తన మిత్రులతో కలసి ఆయన శుక్రవారం రవిరెడ్డి మృతదేహనికి నివాళులర్పించి వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని బోరునా విలపించారు.

**కాంగ్రెస్ నివాళి..**

ముప్పారపు రవిరెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ నాయకులు చీమల వెంకటేశ్వర్లు, టేకులపల్లి మండల అద్యక్షుడు భూక్య దేవానాయక్ అన్నారు. శుక్రవారం వారు లక్యతండాలో రవి రెడ్డి మృతదేహనికి దండలు వేసి నివాళులర్పించారు. రవిరెడ్డి తండ్రి నాటి నుండి కూడా కాంగ్రెస్ పార్టీ భావజాలలు కలిగిన వారని ఆయన్ని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని వారు అన్నారు.




## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

టేకులపల్లి,ప్రభాతవార్త:



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని బేతంపూడి సోసైటి చైర్మన్ లక్కినేని సురేందర్‌రావు అన్నారు.శుక్రవారం కిష్టారం పంచాయతీలో నిర్వహించిన వాలీబాల్ క్రీడ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని , చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటిల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో కిష్టారం సర్పంచ్ జబ్బా విజయలక్ష్మి, మాజి ఎంపీటీసీ పాయం లక్ష్మినర్సు, వెంకన్న, పాయం సత్యం, ఇంచార్జ్ యండీ పాషా, బొల్లి రామనాధం, చింత రాజు, గ్రామ పెద్దలు , క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థినికి బోధనోపకరణాలు పంపిణీ

దమ్మపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:



మండలంలోని దివ్యాంగ విద్యార్థినికి రూ.10వేల విలువ చేసే బోధనోపకరణాలను శు క్రవారం పంపిణీ చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆదేశాల మేరకు జిల్లాలో ఎంపిక చేయబడిన కొద్దిమందికి బోధనోపకరణాలు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా మండల పరిధిలోని మొద్దులగూడెం పాఠశాలలో చదువుతున్న మానసిక దివ్యాంగురాలు తోగర్త నాగ చైతన్యకు హెచ్ఎం ఎన్ నాగరాజు, ఎస్ఎంసి చైర్మన్ శ్రీనివాస్‌ల చేతుల మీదుగా పాఠశాలలో విద్యార్థినికి అందజేయడం జరిగింది. అనంతరం ఆ బ్యాగులో గల విలువైన మెటీరియల్ యొక్క విశిష్టతను, ఉపయోగాన్ని తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కీసరి లక్ష్మి, ఐఇఆర్‌పి నాగలక్ష్మి, సంతోష్, ఉపాధ్యాయులు లక్‌పతి, సోయం శ్రీను, కుంచం నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## రూ.21 లక్షల విలువైన 350 కిలోలల గంజాయి స్వాధీనం

ఇల్లెందు, ప్రభాతవార్త : ఒరిస్సా నుంచి మహారాష్ట్రకు కారులో తరలిస్తున్న 350 కిలోల గంజాయిని ఇల్లెందు పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా సరిహద్దు ప్రాంతమైన సీలేరు నుంచి 350 కిలోల గంజాయిని 70 ప్యాకెట్లలో మహారాష్ట్ర సోలాపూర్‌కు చెందిన సాగర్ దుక్కడ్ కలాం, ఆనంద్ బాలాజీ మక్కాడ్, అమూల్ రాందాస్ అనే ముగ్గురు వ్యక్తులు ఇన్నోవా కారులో గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం భద్రాచలం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు తెలిసి వెం బడించగా, వాహనాన్ని ఆపకుండా అధిక వేగంతో సారపాక వద్ద భారీ కేట్లను గుద్దుకుంటూ తప్పించుకున్నారు. భద్రాచలం ఎక్సైజ్ అధికారులు పాల్వంచ, ఇల్లెందు ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించగా ఇల్లెందు ఎక్సైజ్ సీఐ రాజశేఖర్, ఇల్లెందు సీఐ బానోత్ రాజు ఆధ్వర్యంలో కరెంట్ ఆఫీస్ ఏరియా వద్ద పోలీసులు వాహన తనిఖీ చేస్తుండగా, వారి నుంచి తప్పించుకొని బాబు అనే కానిస్టేబుల్‌ను గాయపరిచి అతివేగంతో ఇల్లెందులోని కొత్త బస్టాండ్ ఏరియాలో కరెంట్ స్తంభాన్ని ఢీకొని వాహనం ఆగిపోయింది. వెంటనే ఇల్లెందు సీఐ బానోత్ రాజు వాహనంలోని ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయాన్ని ఇల్లెందు డీఎస్పి విషయాన్ని వెల్లడించారు.



## నేడు జరిగే గిరిజన ఉపాధ్యాయుల ధర్నాలకు టీపీటీఎఫ్ సంఘీభావం

టేకులపల్లి,ప్రభాతవార్త: ఏజెన్సీ ప్రాంతంలోని ఉపాధ్యాయుల ఖాళీలలో గిరిజన అభ్యర్థులతో మాత్రమే నియమకాలు ,పదోన్నతులు చేపట్టాలని పదోన్నతులలో అడిక్వసి నిబంధనను తొలగించాలని,బదిలీలను వేరు వేరు యూనిట్లుగా జరపాలని డిమాండ్ చేస్తూ అన్ని ఐటీడీఏ కార్యాలయాల ముందు నేడు గిరిజన ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న ధర్నాకు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడేషన్ టీపీటీఎఫ్ భద్రాద్రి జిల్లా అద్యక్షప్రధాన కార్యదర్శులు బి. రాజు, జి.హరిలాల్ సంఘీభావం ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

## గిరిజన ఉపాధ్యాయులతోనే పదోన్నతులు చేపట్టాలి

టేకులపల్లి, ప్రభాతవార్త: ఏజెన్సీ గ్రపాంతంలోని అన్ని యాజమాన్య పాఠశాలలో స్తానిక గిరిజన ఉపాధ్యాయ అభ్యర్థులతోనే పదోన్నతులు చేపట్టాలని, ఉపాధ్యాయ నియమకాల్లో గిరిజన అభ్యర్థులతో భర్తీ చేయాలని టీఎస్ టీటీఎఫ్ మండల అద్యక్షుడు పూల్‌సింగ్ ప్రభుత్వంను డిమాండ్ చేశారు.


## యుననంబైలులో ఉపాధి పనుల పంచాయతీ

**- సామాజిక తనిఖీ ప్రజావేదికలో**

**సర్పంచిపై తిరగబడ్డ కూలీలు**

పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త: వేసవి కాలంలో ఎలాంటి పనులు లేకపోవడంతో ప్రజలు వలసలు వెళ్లకుండా ఉండేందుకు వారు ఉన్న ఊళ్లోనే పనులు చూపించి ఉపాధి కల్పిస్తే ఎవరి గ్రామాల్లో వారే ఉంటారనే ఉద్దేశంతో ప్రభుత్వాలు ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. అయితే ఇప్పటి వరకు జరిగిన పనుల్లో ఏమైనా అవకతవకలు, ఇబ్బందులు, లోటుపాట్లుఏమైనా ఉన్నాయా, లేవా, పని జరిగిన కాలానికి సంబంధించి పేమెంట్ చేశారా లేదా అనే విషయాలపై సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా యానంబైలు పంచాయతీలో ఉపాధిహామీ పనిలో సర్పంచి కుటుంబ సేభ్యులు కలిసి రూ.76 వేలు డ్రా చేసుకున్నారంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనిని బయట పెట్టడానికి ఉపాధిహామీ తనిఖీ బృందాలు వచ్చాయి. ఉదయం 10 గంటలకు గ్రామ సభ నిర్వహించారు. దీంతో అధికారుల సమక్షంలోనే గ్రామస్తులు, సర్పంచి కుటుంబ సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది.

# యువత మేల్కోంటే మంచిది



టేకులపల్లి,ప్రభాతవార్త: టేకులపల్లిలో ప్రస్తుత పరిణామాలు పెడదారి పడుతున్నాయని వాటి నుండి మండలానికి మంచి (చేడు) పరిణామాలకు దారిచూపడం అంత యువత చేతుల్లో ఉందని యువత పెడదారి మార్గాలను మానుకోవాలని టేకులపల్లి సీఐ ఇంద్రాసేన రెడ్డి అన్నారు. శుక్రవారం టేకులపల్లి స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఉదయాన్నే టేకులపల్లి ఎస్సై భూక్య శ్రీనివాస్ విధులు నిర్వహిస్తుండగా తడికలపూడి ఎక్స్‌రోడ్ అనుమాన స్పదంగా తీరుగుతున్న ఇరువురిపై నిఘా పెట్టాగా వారి ప్రవర్తనపై అనుమానం వచ్చిన ఎస్సై శ్రీనివాస్ తన బృందంతో నిఘా పెట్టి అనుమానాలు ఇంకా వెలు వెత్తడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. అదే సమయంలో వారి దగ్గర గంజాయి దోరకడంతో స్టేషన్‌కు తరలించి విచారించారు. దీంతో ఇతర ప్రదేశాల నుంచి వచ్చిన గంజాయికి ఇక్కడే యువతను బానిసలుగా మారుస్తు కొందరు బానిసలు చేస్తున్నారని అటువంటి వారిపై పోలీసుల నిఘా నిరంతరం ఉంటుందని ఆయన అన్నారు. నిందితులపై కేసు నమోదు చేస్తూ రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సీఐ తెలిపారు.

**సమాచారం గోప్యం..**

మండలంలో ఉన్న ప్రజలు మంచి చేడులకు అతీతులని చేడు ప్రవర్తన కలిగిన వారిపై 100 సమాచారం ఇచ్చిన వారి వివరాలు పోలీస్ శాఖ నిరంతరం గోప్యంగా ఉంచుతుందని అనుమానితులపై యువత ఎల్లప్పుడు సమాచారం అందిస్తు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

# పొంగులేటి ఆత్మీయసభను విజయవంతం చేయండి

*దమ్మపేట రూరల్ ,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :*

ఖమ్మం జిల్లా మాజీ యంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిధులుగా విచ్చేయుచున్న పొంగులేటి ఆత్మీయ సభను అభిమానులు, కార్యకర్తలు శ్రేయోభిలాషులు,సానుబూతి పరులు విచ్చేసి జయప్రదం చేయాలని అశ్వారావుపేట నియోజకవర్గ పొంగులేటి అభిమాన నాయకుడు జారె ఆదినారాయణ శుక్రవారం పిలుపునిచ్చారు. ఈ మేరకు నెమలిపేట లోని సభా ప్రాంగణం వద్ద ఆత్మీయకార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నెల 6 వతేదీన మండల కేంద్రంలోని నెమలిపేట సమీపంలో జరుగుతున్న పొంగులేటి ఆత్మీయసభకు నియోజక వర్గ పరిదిలోని అశ్వారావుపేట ,చంద్రుగుండ, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, దమ్మపేట మండలాలనుండి అభిమానులు



వేలాదిగా పాల్గొని తమ అభిమాన నాయకుడికి అండగా తాము ఉన్నామనే విశ్వాసాన్ని కల్పించాలని ఆయన కోరారు. ముందుగా మండల కేంద్రంలోని మహాగణపతి, ఆంజనేయ దేవాలయ సన్నిధిలో పూజా కార్యక్రమములు నిర్వహించి, అక్కడ నుండి నేరుగా ప్రధాన రహదారిపై ద్విచక్రవాహనాల ర్యాలీతో బయలుదేరనున్నట్లు తెలిపారు. సభా ప్రాంగణం దగ్గరలో జీడి గింజల గోడౌన్ సెంటర్ నుండి కొమ్ము నృత్యాలు, డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతించ నున్నట్లు ఆదివాసీ గిరిజన నాయకులు జారే ఆదినారాయణ పేర్కొన్నారు. షుమారుగా 3వేల నుండి 4వేల మంది కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరుకానున్నట్లు ,అందుకు తగిన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు జారె తెలిపారు. సమావేశంలో పొంగులేటి అభిమానులు దారా యుగంధర్, కోటగిరి సత్యంబాబు, రావు గంగాధరరావు, చామర్తి గోపిశాస్త్రి, యరగొర్ల రాదాకృష్ణ, రావు పండుబాబు, పర్వతనేని ప్రసాద్,ఈశ్వర్ విలాస్ ప్రవీణ్, సాయిల నర్సి,శ్రీధర్,పసుమర్తి పెద్దబాబు, గుర్రం మల్లేశ్వరరావు,పండూరి వీరబాబు,యంపిటిసి శ్రీనివాస్, బుద్దారాజు, తదితరులు ఉన్నారు.

# మండలంలో పర్యటించిన జిల్లా అధికారులు

## పంచాయతీ కార్యదర్శులు, ఇజిఎస్ సిబ్బందితో సమీక్ష

*దమ్మపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:*

జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మధుసూదన్‌రాజు, జిల్లా పంచాయతీ అదికారి లక్కినేని లక్ష్మి రమాకాంత్‌లు శుక్రవారం మండలంలో పర్యటించారు. గ్రామీణ అభివృద్ధి అధికారి మండలంలోని మందలపల్లి గ్రామ పంచాయతీలో గల నర్సరీలను సందర్శించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ నాటిన విత్తనాలు మొలకెత్తకపోతే కొత్తగా నాటాలని, పెద్ద మొక్కలకు సపోర్ట్‌గా కర్రలు పెట్టాలని, ప్రైమరీ బెడ్‌లు నిర్వహించాలని తెలిపారు. అనంతరం దమ్మపేట రైతువేదిక అశ్వారావుపేట, దమ్మపేట మండలాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపాధిహామీ పనులలో కూలీలను పెంచాలని, ప్రతీ మండలంలో 1500ల మంది కూలీలతో పనిజరగాలని ఆదేశించారు. క్రీడా ప్రాంగణాలను ప్రతీ గ్రామంలో 10రోజులలో ఏర్పాటు



చేయాలన్నారు. ప్రతీ ఇంటికి ఇంకుడు గుంత నిర్మాణం చేపించాలని అన్నారు. ఈ క్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని, డంపింగ్ షెల్‌లలో తడిచెత్త, పొడిచెత్త వేరుచేసి కంపోస్టు ఎరువు తయారు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓలో చంద్రశేఖర్, విద్యాధర్‌రావు, ఎంపిఓలు పి కృష్ణ, సీతారామరాజు, ఎపిఓలు సుధాకర్‌రావు, నరేష్, పంచాయతీల కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైతాంగ సమస్యలపై తహశీల్దార్‌కు వినతి

*దమ్మపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:*

సిపిఐ అనుబంధ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్‌కు శుక్రవారం రైతాంగ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు సంకుపాక ధర్మ, పద్దం విజయలక్ష్మిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఒకేదఫా లక్షరూపాయల రుణమాఫీ చేస్తానని ఇప్పటి వరకూ చేయలేదన్నారు. వెంటనే ఒకలక్ష రూపాయల రుణమాఫీ చేయాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతు పండించిన ప్రతీ పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ధరణిలో గల తప్పులను సరిచేయాలని, రైతులకు సబ్సిడీపై ఎరువులు, పురుగు మందులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి మండల కార్యదర్శి బెజవాడ రాము, జాన్‌బీ, దొంగ లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్ట్ ఉద్యోగి బలన్మరణం

## హెల్త్ జెఏసి తరపున కుటుంబానికి ఆర్థిక సహాయం

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:*



గత 12సంవత్సరాలుగా ఆరోగ్యకార్యకర్తగా పనిచేస్తున్న తోగ్గూడెంకు చెందిన కాంట్రాక్ట్ ఉద్యోగి పొట్ట మధు శుక్రవారం బలన్మరణంకు పాల్పడ్డారు. ఈ క్రమంలో జిల్లా కాంట్రాక్ట్ ఆరోగ్య శాఖ ఉద్యోగులు జెఏసి తరపున మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. సకాలంలో వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులతో ఆయన ఇట్టి బలవన్మరణానికి పాల్పడ్డారని అనాన్రు. ఇకనైనా ఉద్యోగుల బాధలను మానవత్వంతో గుర్తించి వీరిని రెగ్యులర్ చేయాలని కోరారు. జెఏసి తరపున ఆ కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గొంది వెంకటేశ్వర్లు, పి కృష్ణయ్య, వెంకటేశ్వరావు, రాజు, శ్రీనివాస్, శంకర్, విజయ్‌రాజు, నర్సింహరావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# ఉత్సవాలపై సమీక్షా సమావేశం

*అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 03 , ప్రభాతవార్త*



జిల్లాలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న అన్నపురెడ్డిపల్లిలో త్వరలో నిర్వహించనున్న మహాశివరాత్రి, శ్రీ బాలాజీ వెంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలపై శుక్రవారం మండల అధికారులతో శివాలయ ప్రాంగణంలో ఆలయ మేనేజర్ పి.వి.రమణ సమీక్షా సమావేశం నిర్వహించారు. డి.యస్పీగా బాధ్యతలు స్వీకరించి మొదటి సారి శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామివారి దేవాలయానికి విచ్చేసిన అబ్దుల్ రహమాన్ కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగాసమావేశంలో డియస్పీ మాట్లాడుతూ భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, ఉత్సవాలకు సంబందించి బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు, ఈ సమావేశంలో తహశీల్దార్ భద్రకాళి, సర్పంచ్ బోడా పద్మ, సి.ఐవసంతకుమార్, యస్.ఐ విజయ, ఉపసర్పంచ్ పర్సా వెంకటేశ్వరరావు, పలువురు అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తుమ్మలను మర్యాదపూర్వకంగా కలిసిన రేంజర్

*దమ్మపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:*



దమ్మపేట అటవీశాఖ రేంజర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కరుణాకరాచారి శుక్రవారం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మండల పరిధిలోని గండుగులపల్లిలో తుమ్మల స్వగృహంలో ఆయనను కలుసుకొని పుష్పగుచ్చం అందజేశారు. అదే విధంగా పాల్వంచ డిఎస్పీ వెంకటేశ్వర్లు కూడా తుమ్మల నాగేశ్వరావును కలుసుకోవడం జరిగింది.

# హెల్త్ అసిస్టెంట్ మధు ఆత్మహత్య

*దమ్మపేట రూరల్ ,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మధు గత అర్ధరాత్రి విషపూరిత మందులు తీసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పిహెచ్‌సి నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. తోగ్గూడెం లోని తన నివాసంలో రాత్రి సమయంలో ఈ దురాగతానికి పాల్పడినట్లు సమాచారం. ఐతే మధు ఆత్మహత్యకు గల వాస్తవ కారణాలు వెల్లడించలేదు. విషయం తెలుసుకున్న పిహెచ్‌సి సూపర్‌వైజర్ రామారావు హుటాహుటిన సంఘటనా ప్రాంతానికి చేరుకొని మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఘటనకు సంబందించిన వివరాలను అడిగితెలుసుకునే ప్రయత్నం చేశారు. వెంటనే సంబందిత ఉన్నత శాఖాధికారులకు సమాచారం అందించి తదుపరి కార్యాచరణ చేయడంలో తమ వంతు కర్తవ్యాన్ని పాటించారు. కాగా మృతునితో విధి నిర్వహణలో ఉన్న భాంధవ్యాన్ని తోటి సిబ్బంది జీర్ణించుకోలేక కన్నీటి పర్యాంతమయ్యారు. మృతుని కుటుంబసభ్యులకు పిహెచ్‌సి వైద్యులు, సిబ్బంది తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

# కెసిఆర్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కెసిఆర్ ధ్యేయం**

**మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్**



*వైరా, ఫిబ్రవరి03,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను చూసి పలు రాష్ట్రాలు ఆయా రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలను అమలుచేయాలని చూస్తున్నారని వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ అన్నారు. శుక్రవారం వైరాలో మదన్‌లాల్ క్యాంపు కార్యాలయం నందు వైరా మున్సిపాలిటీ పరిధిలోని బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈస ందర్భంగా బానోతు మదన్‌లాల్ మాట్లాడుతూ సంక్షేమ సారధిగా తెలంగాణ రాష్ట్ర ప్రజల హృదయాల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. ప్రతిఒక్కరి అభివృద్ధి ధ్యేయంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ దేశ భవిష్యత్తు కోసం తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అన్ని సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఉద్దేశనయంతో బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆడపిల్లల పెళ్లి ఇబ్బంది కాకఉండా ఉండేందుకు నేనున్నానని భరోసా కల్పిసూనత కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పదకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. వ్యవసాయ రంగాన్ని సస్యశ్యామలంగా మార్చేందుకు ప్రాజెక్టులను ఏర్పాటుచేయడం జరిగిందని, వ్యవసాయం చేసేందుకు రైతుబంధు, రైతుభీమా పథకాలను ప్రవేశపెట్టిన రైతు పక్షపాతి నిరంతరం రైతు శ్రేయస్సు కోరుకునే ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. ప్రతి కార్యకరనత బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పార్టీని మరింత పటిష్టపరచాలని, ప్రతి ఇంటికి బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు వెళ్లి కెసిఆర్ సంక్షేమ పథకాలను వివరించాలని ఆయన తెలిపారు. ముచ్చటగా తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించిన కౌన్సిలర్ మరికంటి డేడికుమారి

*వైరా, ఫిబ్రవరి03,ప్రభాతవార్త:*



వైరా మున్సిపాలిటీ 1వ వార్డు నందు ప్రభుత్వ వైద్యశాల వారి ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంపును కౌన్సిలర్ మరికంటి డేడికుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ టెస్ట్ నిర్వహించి డాక్టర్స్ పేషెంట్లకు ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొణిజర్ల మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సమధియ, డాక్టర్ కీర్తన, హెచ్‌వి రోజరాణి, ఏఎన్ఎం సుగుణ, ఆయుష్ సిబ్బంది, పలువురు ప్రముఖులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## వీల్‌చైర్ అందజేత

*వైరా, ఫిబ్రవరి03,ప్రభాతవార్త:*




లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్ ఆధ్వర్యంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ పూనాటి అప్పారావు(యుఎస్ఏ) జన్మదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చీదిరాల శ్రీనుకు వీల్‌చైర్ అందజేశారు. అనంతరం పిడిజి డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ శుభోదయం ట్రస్ట్ ద్వారా సుమారు 100 మంది విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూనాటి రాణి, డాక్టర్ కాపా చంద్రకళ, జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జెడ్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, క్లబ్ సెక్రటరీ తోటకూర శ్రీకాంత్, క్లబ్ ట్రెజరర్ గంగవరపు కిషన్, కాపా గోపాలరావు, కాపా ఆదిలక్ష్మి, పూనాటి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను పరిశీలించిన ఆర్ అండ్ బీ సీఈ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని ములకపాడు నుండి కొత్తపల్లి వరకు ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రోడ్డు పనులను ఆర్ అండ్ బీ శాఖ సీఈ వెంకటేశ్వరరావు ఎస్ఈ లక్ష్మణ్ శుక్రవారం పరిశీలించారు. ఎన్నో సంవత్సరాలుగా ఏజెన్సీ వాసులు ఎదురుచూస్తున్న దుమ్ముగూడెం మండలంలోని ప్రధాన రహదారి అయిన ములకపాడు నుండి కొత్తపల్లి వరకు ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో ఎల్‌డబ్ల్యూఈ నిధులతో సుమారు రూ.22 కోట్ల నిధులతో రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించారు. ఇట్టి పనులను సీఈ పరిశీలించారు. ములకపాడు, కాటాయిగూడెం, మహదేవపురం, తదితర గ్రామాలలో రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. మార్చి నెల ఆఖరి కల్లా రోడ్డు పనులు పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ డీ.భీమ్లా , డీఈ బీ.హరిలాల్, ఏఈఈ బి.రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన పశుగర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరం

*వైరా, ఫిబ్రవరి03,ప్రభాతవార్త:*

పశుసంవర్ధకశాఖ, పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వైరా మండలం కొష్టాల గ్రామంలో పశుగర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మంచాల జయరావు, ఉప సర్పంచ్ ఈవూరి ఆదిలక్ష్మిఓ చికత్సా శిబిరం నిర్వహించారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎం.రాకేష్‌కుమార్ రైతులకు ఏడాదికి ఒక దూడ పొందుట వలన కలిగే ప్రయోజనాలు గర్భకోశ వ్యాధులు, నివారణ చర్యలు వివరించారు. ఈ శిబిరంలో 23 గర్భకోశ వ్యాధులకు చికిత్స, 36 గేదె దూడలకు నత్తల మందు, 12 గేదెల దూడలకు బ్రూసెల్లోసిస్ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ టి.లక్ష్మణాచారి, జేవివో సురేష్, విఎ ప్రకాశ్, గోపాలమిత్రలు బి.కృష్ణయ్య, ఈ.ప్రభాకర్, నరేష్,గ్రామ రైతులు పాల్గొన్నారు.



## వరిపైరుపై సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టండి

**-వ్యవసాయాధికారి శివరామకృష్ణ**

*చర్ల, ప్రభాతవార్త :*



రబీ సీజన్‌లో తాలిపేరు ప్రాజెక్టు కింద సాగుచేసిన వరిపంటపై ఆకుముడత కాండం తొలిచే పరుగులు ఉధృతంగా వ్యాపిస్తున్నాయని, వీటి నివారణకు రైతులు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి శివరాంప్రసాద్, సూచించారు. శుక్రవారం మండలంలోని లింగాల, గుమ్మడివరం, ఆర్.కొత్తగూడెం, గోగుబాక, గ్రామాలలో సాగుచేసిన వరిసాగును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు 4700ల ఎకరాల్లో వరిసాగు చేశారని, 3200ల ఎకరాల్లో 1010, 1500ల ఎకరాల్లో విత్తనోత్పత్తి సాగుబడి అవుతుందన్నారు. ఈ పంటపొలాల్లో ఆకుముడత పురుగు, కాండం తొలిచే పురుగు ఉధృతంగా ఉందని గమనించడం జరిగిందని, వీటి నివారణకు ఒక ఎకరాలకు కార్బోహైడ్రో క్లోరిడ్, 400ల గ్రాములు క్లోరాంటోనిలీప్రోల్ 60 ఎం.ఎల్ ఒక ఎకరానికి పిచ్చికారి చేయాలని, కాండం తొలిచే పురుగు నివారణకు కార్బోఫ్లోరాన్ 3జీ గులికలు, ఎకరానికి 10 కేజీల చొప్పున వేయాలని సూచించారు. పై పాట్‌కు 1.5 గ్రాములు కార్‌ట్రాప్ హైడ్రోక్లోరైడ్ ఒక లీటర్ నీటికి దీని కలిపి పిచ్చికారి చేయాలన్నారు. రైతులు సాగు చేసిన పంట పొలాలలో చీడ పురుగు నివారణకు వ్యవసాయ అధికారులను సంప్రదించి తగు సూచనలు తీసుకోవాలని సూచించారు. ఏఈవో పృద్వీరాజ్, రైతులు ఇందల రమేష్, సీతాపతిరాజు, నీలాద్రి వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి ట్రైసైకిల్ అందజేత

*కారేపల్లి, ప్రభాతవార్త, పిబ్రవరి 3*



మండల పరిదిలోని పోలంపల్లి పంచాయతీ ఎస్‌సి కాలనీకి చెందిన భూపతి రాజు అనే దివ్యాంగుడికి జిల్లా సిపి విష్ణు ఎస్ వారియర్, ఖమ్మం ఎసిపి బస్వారెడ్డి చేతుల మీదుగా ట్రైసైకిల్‌ను అందజేసారు. సామాజిక కార్యక్రమాల్లో భాగస్వామ్యులై ఇటీవల సింగరేణి మండల పరిదిలోని పలు ప్రాంతాలలో కారేపల్లి ఎస్ఐ పి రామారావు చొరవతో వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో ట్రైసైకిళ్లు, దుప్పట్లు ఇతర సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. దీనికి ఆయన పోలీసు సిబ్బందిని అభినందించారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన బానోతు మదన్‌లాల్

*వైరా, ఫిబ్రవరి03,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో కమ్మవారి కళ్యాణ మండపం నందు శుక్రవారం జరిగిన వివాహ వేడుకలు పాల్గొన్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ నూతన దంపతులైన ప్రశాంత్‌గ్రేసి కిరణ్‌లను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో దండ్యాల వెంకటనరసయ్య, విలాసాగరం వెంకటేశ్వర్లు, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, పసుపులేటి సురేష్, పుసులూరి సురేస్, విలాసాగరం నరేష్, ఆదూరి ప్రేమ్‌కుమార్, దొంతెబోయిన గోపియాదవ్, నారపు కిరణ్, పోశం శ్యామ్, వల్లపు రాము, నల్లమోతు లక్ష్మీనారాయణ, సాదం సాయి, బత్తుల వెంకటేష్, యంద్రాతి గోపాలరావు, ఏలూరి నర్సింహారావు, బోస్ పాల్గొన్నారు.






## బాధ్యతలు స్వీకరించిన వైద్యాధికారిణి

పెనుబల్లి, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త



మండల పరిధిలోని లంకపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవఖానా వైద్యురాలిగా డాక్టర్ హఫీజా తస్లీమా శుక్రవారం బాధ్యతలు స్వీక రించారు. లంకపల్లి గ్రామంలో నిర్మించిన పల్లె దవ ఖానా ఇటీవలే వెల్‌నెస్ సెంటర్‌గా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్యశాలకు ఇదే గ్రామంలో విధులు నిర్వహిస్తున్న లంకపల్లి ఎఎన్ఎం నిశ్రత్ బేగం కుమార్తె హఫీజా తస్లీమా కావడం విశేషం. తల్లి, కూతురు లంకపల్లి వాసులు కావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కల్లూరు ఎస్సైగా పి. రఘు

కల్లూరు, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త



కల్లూరు రక్షకభట నిలయం నూతన ఎస్సైగా పి.రఘు శుక్రవారం సాయ ంత్రం బాధ్యతలు స్వీకరించారు. కల్లూ రులో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న బి. కొండలరావును ఖమ్మం టూ టౌన్‌కు బదిలీ చేస్తూ సిపి కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ కావడంతో ఆయన స్థానంలో రఘు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. మండల ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ రక్షణ వలయంగా ప్రజలకు అండగా ఉంటానని ఈ సందర్భంగా ఎస్సై పి. రఘు తెలిపారు.

## ఆర్మీ జవాన్‌గా ఎంపికైన లంకపల్లి వాసి

పెనుబల్లి, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త



మండల పరిధిలోని లంకపల్లి గ్రామపంచాయితీలోని శ్రీనివాసపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన షేక్ అజ్గర్ అలీ ఆర్మీ జవాన్‌గా ఎంపికైనారు. ఈ మేరకు ఎంపికైనట్లు ధృవపత్రం రావడంతో ఆనందం వెల్లిబుచ్చారు. అజ్గర్ ఆలీ తండ్రి షేక్ జానిమియా లంకపల్లి పంచాయితీలోని నర్స రీలలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు ఎంపికైనట్లు అం దులో లంకపల్లి వాసి ఉండటంతో గ్రామంలో సందడి నెలకొంది. దేశం కోసం పనిచేయడం పట్ల అజ్గర్ అలీ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లంకపల్లి పంచాయితీ సర్పంచ్ ముచ్వా సరోజిని, గ్రామ పెద్దలు ముచ్వా అశోక్, వెంకటరెడ్డి, చిలుకూరి వెంకట రామారావు, మామిళ్ళ సత్యనారాయణ, ముత్తుం పురుషోత్తం తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## పొంగులేటి వద్ద డబ్బులు అడుక్కున్నప్పుడు వ్యాపారి అని గుర్తుకు రాలేదా..?


తల్లాడ, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త

మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వద్ద మండలానికి చెందిన నాయకులు పంచాయితీ, ఎంపిటిసి ఎన్నికల్లో ఒక్కొక్కరు రెండేసి సార్లు అడుక్కొని ఎన్నికల్లో పోటీచేసినప్పుడు పొంగులేటి వ్యాపారి అని గుర్తుకు రాలేదా అని ఆయన అనుచరులు టీఆర్ఎస్ నాయకులపై ధ్వజమెత్తారు. శుక్రవారం గోపిశెట్టి వెంకటేశ్వర్లు గృహంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ పొంగులేటికి 4 సంవత్సరాల నుండి ఏ పదవి లేదని ఆయన అనుచరులు కూడా ఎక్కడి బి ఫారంలపై పోటీచేయలేదని పొంగులేటి టీఆర్ఎస్ పటిష్ఠత కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది లక్షల కుటుంబాలు ఉండగా ఎనిమిది లక్షల కుటుంబాలకు ఆర్థికంగా చేయూతతో పాటు వారి తలుపు తట్టారని, అలాంటి వ్యక్తిపై స్థాయి లేని నాయకులు విమర్శలు చేయడం సరైంది కాదని ఇప్పటికైనా ఆ నాయకులకు దమ్ముంటే ప్రజాక్షేత్రంలో ఎదుర్కోవాలని డిమాండ్ చేశారు. పొంగులేటిని వ్యాపారి అనే నాయకులు జిల్లాలో ఉన్న నామ, పువ్వాడ, వద్దిరాజు రవిచంద్రలు వ్యాపారులు కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో గోపిశెట్టి వెంకటేశ్వర్లు, గణేశుల రవి, తుమ్మలపల్లి రమేష్, తూము వెంకట నారాయణ, ఎర్రి నరసింహారావు, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, మాగంటి శ్రీను, దొడ్డా ప్రసాద్ మాట్లాడగా కార్యక్రమంలో ఎర్రి నరసింహారావు, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, మాగంటి శ్రీను, దొడ్డా ప్రసాద్ మాట్లాడగా కార్యక్రమంలో మీర్జా మైబు, పండారి ఏడుకొండలు, పోట్రు శ్రీను, ఏరుగ గోపాలరావు,శ్రీను, బాలకృష్ణ, కటికాల శ్రీను తదితరులు పాల్గొన్నారు. టికాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్ సెక్రటరీని సన్మానించిన ఎమ్మెల్యే

సత్తుపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:

జేవీఆర్ ఓసీ ఫిట్ సెక్రటరీ జేఎస్ఆర్ మూర్తి సింగరేణి కొత్తగూడెం ఏరియా ఉత్తమ ఉద్యో గిగా, కార్మిక నాయకుడిగా ఎంపికైన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అధ్యక్షతన అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య హాజరై సింగరేణి



కొత్తగూడెం ఏరియా ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన జేఎస్ఆర్ మూర్తిని శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈసం దర్భంగా విధి నిర్వహణలో ఆయన సంస్థకు అందించిన సేవలను కొని యడారు. ఈ కార్యక్రమంలో కిష్టారం ఫిట్ సెక్రకటరీ మురళీ కృష్ణ, ఆర్గ నైజింగ్ సెక్రటరీ యూసఫ్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కూనం వెంకటేశ్వర్లు, శ్రీధర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్లీ పోలీస్‌కి నిదర్శనం ఏసీపీ వెంకటేష్

## పోలీస్‌శాఖ చరిత్రలో ప్రథమం 'వానర వనం' ఏర్పాటు

## స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యంలో ఏసీపీకి ఘన సన్మానం

సత్తుపల్లి, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:





శాంతి భద్రతల శాఖలో అణువణువునా అప్రమత్తంగా ఉండే కల్లూరు సబ్ డివిజన్‌లో ప్రజల మధ్య ఫ్రెండ్లీ పోలీస్‌గా వ్యవహరిస్తూ కల్లూరు డివిజన్‌లో ఏసీపీ ఉత్తమ అధికారిగా నిలిచారని పలు స్వచ్ఛంధ సంస్థలకు చెందిన ప్రముఖులు ఆయనను ఘనంగా సత్కరించి సేవలను కొనియాడారు. ప్రజలకు సేవలందిస్తూనే కరోనా కాలం నుంచి నేటి వరకు మరో పక్క మూగ జీవాలకు (కోతులు) సైతం ఆహారాన్ని అందిస్తూ కోతులకోసం రెండెకరాల విస్తీర్ణ స్థలంలో జామ, సపోట,మామిడి, అరట్టి, కొబ్బరి తదితర పండ్ల చెట్లను నాటి పోలీస్ శాఖ చరిత్రలోనే ఈ వనం ఏర్పాటు చేయడంలో ప్ర ప్రథమంగా ఏసీపీ వెంక టేష్ నిలిచారని సత్తుపల్లి వెహికిల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, గురుజ్యోతి స్వచ్ఛంధ సంస్థల అధ్యక్షులు చిత్తు లూరి ప్రసాద్‌లు కొని యాడారు. ఆయన స్థాపించి నటువంటి వానర వనంలో బధిలీ అయిన సందర్భంగా స్వచ్ఛంద సంస్థల ఆధ్వ ర్యంలో శుక్ర వారం రాత్రి పెద్ద ఎత్తున వీడ్కోలు సభ జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన వహించగా, పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరై ఏసీపీ వెంకటేష్ కల్లూరు డివిజన్‌లో దాదాపు నాలుగ సంవత్సరాల పాటు విధులు నిర్వహించి అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొంది ఉత్తమ అ ధికారిగా వెంకటేష్ పేరు పొందారని పలువురు కొనియాడారు. అదే విధంగా అడవులలో నివశించే కోతులకు అడవులు అంతరించిపోవడంతో వాటికి ఆహారం అందించడం కోసం తన కార్యాలయం పక్కనే వివిధ పండ్లతో వానరవనం ఏర్పాటు చేసి జంతు సేవకుడిగా ఏసీపీ వెంకటేష్ ఆదర్శంగా నిలిచారరని, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు గాదెరెడ్డి సుబ్బారెడ్డి,, లైవ్ స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకులు గార్లపాటి రామకృష్ణ, జి. రాంబాబు రెడ్డిలు కొనియాడారు. ప్రజలు, ఉన్నతాధికారులు, సిబ్బంది తన విధి నిర్వహ ణలో మంచి ప్రోత్సాహం అందించడంవల్లే సేవలందించగలిగానని, సత్తుపల్లిలో వీరు చూపిన ప్రేమానురాగాలు, అభిమానం జీవితాంతం గుర్తుండి పోతాయని సన్మాన గ్రహీత, ఏసీపీ ఎన్ వెంకటేష్ అన్నారు. ఏసీపీని సన్మానించిన వారిలో మున్సిపల్ కమిషనర్ కోడూరి సుజాత, గీతమ్స్ కళాశాల డి.శ్రీనివాసరెడ్డి, నవ భారత్, విద్యా భారత్, శ్రీ వాణి కళాశాలల ప్రిన్సిపల్‌లు జి. నర్సింహారెడ్డి, లింగారెడ్డి, ప్రవీణ్ రెడ్డి తదితర విద్యా సంస్థలు, స్వచ్ఛంధ సంస్థలువారు ఏసీపీని సన్మానించిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ రూరల్ సీఐలు టి. కరుణాకర్, సీహెచ్. హనూక్‌లు పాల్గొన్నారు.

## అసెంబ్లీ, శాసన మండలి స్పీకర్‌లను కలిసిన ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు తొలి రోజు శుక్రవారం ప్రారంభమై దృష్ట్యా సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య మర్యాధ పూర్వకంగా అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిలను మర్యాధ పూర్వకంగా కలిశారు. వారిని కలిసిన వారిలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మాత్యులు తన్నీరు హరీశ్‌రావు ఉన్నారు



## సత్తుపల్లి సబ్ జైలర్‌గా ప్రవీణ్

సత్తుపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:



సత్తుపల్లి సబ్ జైలర్‌గా విధులు నిర్వహించినహన్మంతరావు ఖమ్మం జిల్లా జైలుకు బధిలీ అయ్యారు. ఆయన స్థానంలో పరకాలలో సబ్ జైలర్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్‌ను సత్తుపల్లి సబ్ జైలర్‌గా నియమిస్తూ జైలుశాఖ డీఈ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు సత్తుపల్లి సబ్ జైలర్‌గా ప్రవీణ్ శుక్రవారం బాధ్యతలు చే పట్టారు. విధులలో జాయిన్ అయిన సబ్ జైలర్ ప్రవీణ్‌ను మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణారెడ్డిలు మర్యాధపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, కౌన్సిలర్ షేక్ చాంద్‌పాషా తదిరులు ఉన్నారు.

## బాధ్యత కుటుంబానికి ఆర్థిక సాయంగా రూ. 25వేలు అందించిన వైఎస్ఆర్ టీపీ

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :



మండల పరిధిలోని కాకరవాయి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ అభిమాని ప్రస్తుత వైఎస్ఆర్ తెలంగాన పార్టీ నాఆయకులు బండారు సురేష్‌రెడ్డి యొక్క తండ్రి నారాయణరెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా ఇట్టి విషం తెలుసుకున్న వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ వ్యవస్థాపకురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాను సారం వైఎస్ షర్మిలరెడ్డి పాలేరు నియోజకవర్గం వ్యక్తిగత సహాయకులు నంద్యాల రవీందర్‌రెడ్డి ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం నిమిత్తం రూ. 25000లను అందించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల రవీందర్‌రెడ్డి వెంట వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కార్యదర్శి కొత్త బాలాజీ, మండల పార్టీ అధ్యక్షులు వాలూరి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అన్నాబత్తుల కృష్ణ, పాలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏనుగంటి కృష్ణ, వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ సీనియర్ నాయకలు కొంగరదాజేష్, ఆంజనేయులు, రమేష్, పట్టాబి, లక్‌పతి రవీందర్‌రెడ్డి, వీరాంజనేయులు, వైఎస్ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి

కామేపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:




కామేపల్లి మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఎదుట నల్లజెండాలతో ఎఐకెఎంఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు రాము, రాజు, పివైఎల్ మండల అధ్యక్షుడు దాసు,సక్రంలు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా అరెస్టు చేసిన సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా, ప్రజాసంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో విద్య రంగానికి 30శాతం నిధులు కేటాయించాలని కోరారు.

## పూడికతీత పనులను పరిశీలించిన ఏపీఓ శ్రీరాణి

కామేపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని కంబాలకుంట చెరువులో నిర్వహిస్తున్న పూడికతీత పనులను శుక్రవారం ఎపిడి పరిశీలించారు.ఈ సందర్భంగా పనులలో నాణ్యత పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, ఏపీఓ అద్దంకి శ్రీరాణి, పంచాయతి కార్యదర్శి బి.రవికుమార్, టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ ,అసిస్టెంట్ మంజుల ,కూలీలు,ముఠామేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు. .



## ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలి

**కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**డాక్టర్ నెల్లూరి చందన**



కామేపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకొని అంధత్వం నుండి రక్షణ పొందాలని డాక్టర్ నెల్లూరి చందన, మండల స్పెషల్ ఆఫీసర్ జి.రవిబాబు, ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా, ఎంపీవో జీవీఎస్ శుక్రవారం కోరారు.కామేపల్లి మండలం నెమలిపురి పంచాయితీ కార్యాలయంలో కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక సర్పంచ్ భూక్యా విజయమోహన్ లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న నాణ్యమైన ఆధునిక కంటి వైద్య సేవలను, కంటి అద్దాలను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నేత్రవైద్య సహాయకురాలు సంపూర్ణ, పంచాయితీ కార్యదర్శి కోటేశ్వరరావు, హెల్త్ సూపర్‌వైజర్ జె.శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్‌లు జి.తిరుమలయ్య, శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## జనం మధ్య కార్పోరేటర్ జన్మదిన వేడుకలు

**-అంబరాన్నంటిన అభిమానుల కోలాహలం**

**-శుభాకాంక్షలు తెలిపిన మేయర్, కార్పోరేటర్**

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

గ్రేటర్ వరంగల్ మహానగరంలోని 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి జన్మదిన సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి సిద్దిపేట నుంచి చెరవాణిలో, పలువురు కార్పొరేటర్లు బస్వరాజు కుమారస్వామికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డివిజన్‌లోని పోచమ్మమైదాన్ జంక్షన్, కొత్తవాడ, బ్యాంక్ కాలనీ, రఘునాథ్‌పూరి, ఎస్సీ కాలనీ వివిధ అపార్ట్‌మెంట్‌లో స్థానిక ప్రజలు, అభిమానులు, బల్దియా అధికారులు, మున్సిపల్ సిబ్బంది, యువత ఆధ్వర్యంలో సుమారు 27 చోట్ల కేక్ కటింగ్‌లు చేసి అన్నదాన కార్యక్రమాలతో పాటు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి అభిమానులు బాణాసంచా పేల్చి తమ నాయకుడికి ఆత్మీయ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్‌లో స్థానిక యువకులు డీజే ర్యాలీతో దాదాపు రాత్రి 11 గంటల నుంచి అర్ధరాత్రి 2 గంటల వరకు సంబరాలు అంబరాన్నంటేలా జన్మదిన వేడుకలనునిర్వహించారు. ఈ సందర్భంగా బస్వరాజు కుమారస్వామి మాట్లాడుతూ ఎన్నో అవాంతరాలు, ఇబ్బందులు ఎదురైనప్పటికీ వాటన్నింటిని అధిగమించి అభిమానులు, స్థానిక ప్రజల ఆశీస్సులు దీవెనలతో మరళ కార్పోరేటర్ అయ్యానని నా రాజకీయ జీవితంలో పదవిలో ఉన్నా లేకపోయినా స్థానిక ప్రజలను, నమ్ముకున్న వారిని చివరి రక్త బొట్టు ఉన్నంతవరకు ప్రజా సేవకే అంకితం అవుతానని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఎంతో అభిమానంతో తన జన్మదిన వేడుకలు నిర్వహించిన అభిమానులకు కార్యకర్తలకు నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ట్రాఫిక్ ఎస్సై రావెళ్ల రామారావు, తౌటి శ్రీనివాస్, పంగ దయానంద్, యోసెబ్‌రాజ్, రైల్వే సుధాకర్, జన్ను సుధాకర్, పరమేశ్వర్, చుంచు జితేందర్, జన్ను ప్రశాంత్, జన్ను నరేష్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఆగ్రోస్ కోరమాండల్ పై తహసీల్దార్‌కు ఫిర్యాదు

నేలకొండపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:




రైతాంగానికి ఎరువుల కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్న ఆగ్రోస్ కోరమాండల్ వంటి వాటి పై ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నేలకొండపల్లి మండల కార్యదర్శి పగిడికత్తుల నాగేశ్వరరావు డిమాండ్ చేసారు. ఈ మేరకు శుక్రవారం అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు నేలకొండపల్లి మండల తహసీల్దార్ దార ప్రసాదుకు వినతిపత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు, మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దామల్ల రామదాసు, సామాజిక కార్యకర్త కనకంపూడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బిజేపి అధికారంలోకి రావడం ఖాయం

**-బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ వెల్లడి**

నేలకొండపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:

రాభోయే రోజులలో రాష్ట్రంలో బిజేపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు మండల బిజేపి పార్టీ కార్యవర్గ సమావేశం మండల బిజేపి కమిటి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో నున్నా రవికుమార్ మాట్లాడుతూ బిజేపి పార్టీ అన్ని గ్రామాలలో బిజేపి గ్రామ కమిటీలు ఏర్పాటు చేసుకుని సంస్థాగతంగా బలోపేతం కావాలని ఆయన చెప్పారు. వచ్చే ఎన్నికలలో పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో బిజేపి పార్టీ జండా ఎగురుతుందని ఆయన చెప్పారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో రూ.20లక్షల కోట్లు నిధులు కేటాయించి అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంభందించిన నిధులను గ్రామ పంచాయతీలకు పంపిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం వాటిని అక్రమ మార్గంలో వాడుకుంటున్నదని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు నున్నా రవికుమార్, జిల్లా కిసాన్‌మోర్చా అధ్యక్షుడు చావా కిరణ్, బిజేపి నాయకులు భవనాసి దుర్గారావు, కోటి హనుమంతరావు, మీగడ గోపి, నున్నా వెంకటేశ్వరరావు, సూరేపల్లి జ్ఞానరత్నం, కాళింగ వెంకటేశ్వర్లు, చెరుకుపల్లి వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల బూత్ కమిటి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# మెడికల్ కాలేజీ ఏర్పాటుకు సన్నాహాలు

**భవనాల సదుపాయాల కల్పనకు రూ. 166కోట్లు మంజూరు**

**వచ్చే సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభం**

**పాత కలెక్టర్ భవనాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**




ఖమ్మం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : జిల్లాకు మంజూరైన వైద్య కళాశాల ఏర్పాటుకు భవనాలు, సదుపాయాల కల్పనకు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూరింటెండెంట్ డా॥ బి వెంకటేశ్వర్లుతో కలిసి శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. పాత కలెక్టరేట్‌లోని శాఖల కార్యాలయాలు తరలింపు మిగిలిన శాఖలు పూర్తి స్థాయిలో ఖాళీ, ఈవీఎం గోడౌన్ వద్ద వైద్య కళాశాల పనులు ప్రారంభం వీసీ మాల్, ప్రజా సమావేశానికి మందిరం, రికర్డు రూమ్, సివిల్ సప్లయ్ భవనం, ఈవీఎం గోడౌన్, రోడ్డు భవనాల శాఖ కార్యాలయాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మట్లాడుతూ... జిల్లాకు మంజూరైన వైద్య కళాశాల ప్రస్తుత కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాకు మంజూరైన వైద్య కళాశాల ప్రస్థుద కలెక్టరేట్, ఆర్అండ్‌బి కార్యాలయాల స్థానంలో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సివిల్ పనులకు రూ. 68కోట్లు, రూ. 98కోట్లు భవనాలు సదుపాయాలకల్పనకు మొత్తంగా రూ 166 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. హాస్టల్ కొరకు బాలుర, బాలికలకు విడివిడిగా భవనాలు గుర్తించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి తరగతుల ప్రారంభానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఉన్న భవనాలకు అవసరమైన మార్పులు చేసుకొని ఉపయో గంలోకి తేవాలని అన్నారు. ఖాళీ ప్రదేశాలలో భవనాల నిర్మాణం చేపట్టాలన్నారు. కాలెజ కౌన్సిల్ హాల్, ప్రిన్సిపాల్ ఛాంబర్, ఆకాడమిక్ సెక్షన్, హిస్తాలజి ల్యాబ్, లెక్చరర్ హాల్ తదితరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రమాణాల మేరకు తరగతి గదులు, ల్యాబ్ తదితర ఏర్పాట్లు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్ మధుసూదన్, జిల్లా రెవిన్యూ అధికారి శిరీష, ఆర్ఎంవో డా॥ శ్రీనివాస్, టీఎస్ ఎంఎస్ఐడీసీ ఇఇ ఉమా మహేశ్వరరావు, ఆర్అండ్‌బి ఇఇ శ్యాంప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

## ఖమ్మం టౌన్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన పీవీ గణేష్



ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : ఖమ్మం టౌన్ ఏసీపీగా పీవీ గణేష్ ఖమ్మం ఏసీపీ కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్‌ని మర్యాధపూర్వకంగ కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ సుభాష్‌చంద్రబోస్‌ని కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## శిక్షణలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**- డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి**

భద్రాచలం, ప్రభాతవార్త : నిరుద్యోగులైన గిరిజన విద్యార్థులు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రభుత్వ ఉద్యోగాలను సాధించి వారి యొక్క జీవనాన్ని పెంపొందించుకోవడానికి



ఇక్కడ ఇస్తున్న శిక్షణలు ఎంతో ఉపయోగపడతాయని ఈ శిక్షణలను గిరిజన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి అన్నారు. శుక్రవారం ఐటీడీఏ ప్రాంగణంలోని పీఎంఆర్సి భవనంలో ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్‌లు పోటీ పరీక్షలలో విజయం సాధించడానికి మెయిన్స్ ఉచిత శిక్షణ శిబిరాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కమిషనరల్ వారి ఆదేశానుసారం, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రత్యేక శ్రద్ధతో నిరుద్యోగులైన గిరిజన విద్యార్థులకు పోటీ పరీక్షలలో విజయం సాధించి ప్రతి ఒక్కరు ఉద్యోగాలు సంపాదించుకునే విధంగా నిష్ణాతులైన ప్యాకెల్టను నియమించి, మెయిన్స్ ఉచిత శిక్షణను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. దాదాపు 300 మంది ఈ శిక్షణ తీసుకుంటున్నందున 60 రోజులపాటు శిక్షణ ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఫ్యాకల్టీలు బోధించే అంశాలను శ్రద్ధతో విని అవగతం చేసుకోవాలని, అలాగే పిఈటిలు ఇచ్చే శిక్షణను బాధ్యతగా నేర్చుకుని పోటీ పరీక్షలను ధైర్యంగా తట్టుకుని అలాగే పరీక్షలు బాగా రాసి ప్రతి ఒక్కరూ విజయం సాధించి ఉద్యోగాలు సంపాధించి మీ యొక్క జీవితానికి బాగుపరుచుకుని మీ యొక్క తల్లిదండ్రులు, శిక్షణ ఇస్తున్న అధికారుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇక్కడ ఇస్తున్న శిక్షణ సద్వినియోగం చేసుకుని ఐటిడిఏకు మంచి పేరు తీసుకుని రావాలని అన్నారు. ఇక్కడ శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులకు పౌష్టికారమైన ఆహారంతోపాటు ఉచిత వసతి సౌకర్యం కల్పించడం జరుగుతుందని, దీనిని సద్వినియోగం చేసుకుని పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ వెంకటేశ్వరరావు, హనుమంతు, పిఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిలబస్ త్వరగా పూర్తి చేయాలి

**-ఏపీవో డేవిడ్‌రాజ్**

భద్రాచలం, ప్రభాతవార్త : గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సిలబస్ తొందరగా పూర్తి కావాలని, పూర్తి చేయనివారు వెంటనే పూర్తయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటూ పాఠశాలకు సంబంధించిన అన్ని రకాల సౌకర్యాలు సమకూర్చే విధంగా సంబంధిత ప్రిన్సిపాల్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఇన్చార్జి ఆర్సిఓ డేవిడ్‌రాజు అన్నారు. శుక్రవారం తన



ఛాంబర్ నుండి పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ కళాశాలల యొక్క ప్రిన్సిపాల్‌లతో ఆయన జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పాఠశాలల్లో సబ్జెక్టు పూర్తి స్థాయిలో కవర్ చేయాలని, పాఠశాలలకు సరఫరా అవుతున్న వస్తువుల నాణ్యత పరిశీలించిన తర్వాతనే తీసుకోవాలని ప్రిన్సిపల్‌లకు ఆదేశించారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న పిల్లలకు తప్పనిసరిగా సిఈఓ కళాశాలలో అందరూ ఎంట్రెన్స్ రాసేలా చూడాలని, ఈనెల 17వ తేదీనాటికి 100% పూర్తి చేయాలని అన్నారు. పాఠశాల, కళాశాలకు సామాన్ల సరఫరా చేసేలా చూసుకోవాలని, అలాగే జిసిసి ద్వారా సప్లై చేసే వస్తువులకు బిల్లులు పూర్తిస్థాయిలో చెల్లించడం జరిగిందని, జిసిసి ద్వారా ఏమైనా వస్తువులు సరఫరా కాకపోతే బయట నుంచి కొనుగోలు చేసి విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారం అందే విధంగా చూడాలని అన్నారు. పాఠశాలల్లో పనికిరాని స్క్రాఫ్‌ను అమ్మిన తర్వాత వాటి నుంచి వచ్చే నిధులు పాఠశాలకు సంబంధించిన చిన్నపాటి మరమత్తులు ఉంటే సంబంధిత ఇంజనీర్లతో మెజర్మెంట్ చేయించి చేయించుకోవాలని, దానికి సంబంధించిన సర్టిఫికెట్ తీసుకుని ప్రతిపాదన పంపాలని అన్నారు. కాలేజి, పాఠశాలలకు విద్యార్థులకు ఉపయోగపడే పలు రకాల పుస్తకాలు కొనుగోలు కొరకు రూ.1,00,00 ఐటీడీఏ పీఓ ఆదేశాలతో ఇవ్వడం జరిగిందని, సంబంధిత ప్రిన్సిపాల్ పుస్తకాలు కొనుగోలు చేసి దానికి సంబంధించిన ప్రతిపాదనలు పంపించాలని, డిగ్రీ కళాశాలలో జేఈఈ మెయిన్స్ పరీక్షలు రాసిన విద్యార్థుల యొక్క మార్కుల సీటు తర్వగా పంపించాలని, ప్రిన్సిపాల్‌లందరూ స్థానికంగా ఉండి విధులు నిర్వహించాలని, తప్పనిసరిగా విద్యార్థులకు క్లాసులు క్రమం తప్పకుండా తీసుకుని పరీక్షలలో మంచి రిజల్ట్ వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.

# ప్రజావసరాలకు అనుగుణంగా పోలీసు శాఖ పనితీరు

**-శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి**

**-ప్రజల రక్షణే లక్ష్యంగా టెక్నాలజీ సంస్కరణలు**

**-సిపి విష్ణు ఎస్ వారియర్**




కారేపల్లి, ప్రభాతవార్త, పిబ్రవరి 3 ప్రజావసరాలకు అనుగుణంగా పోలీసు శాఖ పని చేస్తుందని నూతన టెక్నాలజీతో ప్రజల రక్షణే లక్ష్యంగా ప్రజా సేవకులుగా కట్టుబడి ఉన్నామని ఖమ్మం పోలీసు కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ అన్నారు. కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం సిసి కెమెరాల ప్రాధాన్యతపై జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ పోలీసు సేవలు ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రజావసరాలకు అనుగుణంగా పోలీసు కార్యాలయ భవనాలను తీర్చిదిద్దుతున్నామన్నారు. మెరుగైన సమాజం కోసం నేను సైతం కమ్యూనిటి పోలీసింగ్‌లో భాగస్వామ్యమై సిసి కెమెరాలు ఏర్పాటుచేసుకునేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావటం అభినందనీయమన్నారు. ఖమ్మం పోలీసుశాఖ ప్రత్యేక దృష్టిని సారించిందని ఇందులో బాగంగా జిల్లా వ్యాప్తంగా కెమెరాలతో నిఘా నీడలోకి తీసుకొచ్చే క్రమంలో కారేపల్లి నుండే ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. 24 గంటలు నిర్విరామంగా పనిచేసే ఒక సిసి కెమెరా 100 మంది కానిస్టేబుళ్లతో సమానమన్నారు. 5 కీమీ పరిధిలో రహదారి మార్గంలో ఏం జరిగినా దాని వివరాలు గుర్తించేందుకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఫిబ్రవరి నుండి మిగతా మూడు నెలల్లో జిల్లా వ్యాప్తంగా కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుందన్నారు. తమ స్ట్రక్చర్ సర్వేలో మరొక ప్రధానాంశం కారేపల్లి జంక్షన్‌లో ఉన్న విజువల్స్ లైవ్ ఖమ్మం కమిషనరేట్‌లో కమాండెంట్ కంట్రోల్ సెంటర్‌లో చూసే విధంగా టెక్నాలజీ ఇంటర్‌నెట్ ద్వారా అక్కడికి షిఫ్ట్ చేస్తారన్నారు. ఇదేవిధానంతో హైదరాబాద్‌లోని కమాండెంట్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం అయ్యే విదంగా రూపొందించటం జరుగుతుందన్నారు. 2014 నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 23 కొత్త ఇంటిగ్రేటెడ్ కొత్త కలెక్టరేట్ కార్యాలయాలు, ఎస్‌పి పోలీసుస్టేషన్‌లు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఇక్కడ ప్రజా అవసరాలను గుర్తించి మంజూరి కాకపోయినా పాత భవనాన్ని మరమ్మత్తులుచేయించి సర్కిల్ కార్యాలయం ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. ఇక్కడ పనిచేస్తున్న సిఐ ఆరీఫ్ అలీఖాన్, ఎస్ ఐ పి రామారావులు, నూతనంగా సిఐ కార్యాలయాన్ని తీర్చిదిద్దటం అభినందనీయమని కొనియాడారు. మీ ప్రాంతాలలో అపరిచిత వ్యక్తుల కదలికలు, అసాంఘీక కార్యకలాపాలు గుర్తించడానికి సిసి కెమెరాలు ఎంతగానో సహకరిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఏసిపి బస్వారెడ్డి, కారేపల్లి సిఐ ఆరీఫ్ అలీఖాన్, ఎస్ఐ రామారావు, ఎంపిపి మాలోతు శకుంతల పాల్గొన్నారు.